ప్రతిపక్షం

www.prathipaksham.in

మంగళవారం 23.12.2025 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 273 పేజీలు: 8 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu



మహిళా క్రికెటర్లకు గుడ్ న్యూస్ 8



స్థానిక ఎన్నికలలోల 60 శాతం స్థానాలు సాధించినా, మంత్రులు, ఎమ్మెల్యేలు సమన్వయంతో పని చేస్తే పరిషత్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని సీఎం రేవంత్‌మంత్రులకు సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికలపై సీఎం మంత్రులతో సమీక్షించారు. పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను అభినందించిన ముఖ్యమంత్రి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు.

మరింత కష్టపడి పని చేయాలి

పంచాయతీ ఫలితాలు సంతృప్తికరం..

పరిషత్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సాహం చూపాలి

- సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు
- కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి
- కొంతమంది ఎమ్మెలేల పనితీరుపై అసంతృప్తి
- పార్టీకి నష్టం చేస్తే ఉపేక్షించేది లేదు
- మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష సమావేశం

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, డిసెంబరు 22: ప్రతి జిల్లా, మండలాల్లో స్థానిక ఎన్నికల ఫలితాలను గమనించి, రాష్ట్ర వ్యాప్తంగా పరిషత్ ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులకు సూచించారు. స్థానిక ఎన్నికల ఫలితాలపై సమీక్షతో పాటు, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై సూచనలు చేశారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిద్దామని, ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ భేటీలో ప్రధానంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై చర్చ జరిగింది. ఫలితాలు సంతృప్తికరంగా వచ్చినప్పటికీ, మంత్రులు ఇంకా బలంగా, సమర్థంగా పని చేయాలని సీఎం సూచించారు. సమన్వయం లేక కొన్ని చోట్ల రెబల్స్‌ను నివారించలేకపోయామని

...:: మిగతా 2లో

కేసీఆర్, హరీశ్‌రావు బరితెగించారు

ఆంధ్రోళ్లకు అమ్ముడు పోయింది బీఆర్ఎస్సే

- కేసీఆర్‌కట్టిన కాళేశ్వరం కూలిపోయింది
- రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులు కాంగ్రెస్ కట్టినవే
- 45 టీఎంసీ లేఖ కొత్తది కాదు..
- బీఆర్ఎస్ ఒప్పందాన్ని మేం లేఖగా రాశాం
- మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్22: కేసీఆర్, హరీష్‌రావు బరితేగించి మాట్లాడుతున్నారని, హరిష్‌రావు అతి తెలివి తేటలు ప్రజలు గమనిస్తున్నారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, హరీశ్ రావు వ్యాఖ్యలు సిగ్గులేకుండా ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆంధ్ర వాళ్లకు అమ్ముడు పోయిందే బీఆర్ఎస్ పార్టీ అని మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ డిజైన్ చేసి, నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని, మేడిగడ్డ గురించి మాట్లాడటం ఆపాలన్నారు. తెలంగాణ ప్రజల తలలను తాకట్టు పెట్టి కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని, రాష్ట్రంలో ఇప్పుడు నడుస్తున్న ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నిర్మించినవేనన్నారు. కాళేశ్వరం నుంచి ఐదేళ్లలో 70 టీఎంసీ మాత్రమే నీళ్లను ఉపయోగించారన్నారు.

45 టీఎంసీల లేఖ కొత్తది కాదు..

కృష్ణా జల్లాల విషయంలో 2014 నుంచి 2020 వరకు అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ సంతకాలు పెట్టారని, కాంట్రాక్టర్ల కోసం కమిషన్లకు కక్కుర్తి పడి ఆపేక్స్ లో తక్కువ వాటాకు ఒప్పుకున్నారని ఆరోపించారు. పాలమూరు, డిండి, ఎస్ఎల్బీసీ కేసీఆర్ ఎందుకు పూర్తి చెయ్యలేదని ప్రశ్నించారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి ఏడాదికి వేల 20వేల కోట్లు కడుతున్నామని, కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. 45 టీఎంసీ లేఖ కొత్తది కాదని, గత బీఆర్ఎస్ ఒప్పందాన్నే మేము లేఖగా రాశామన్నారు. 90 టీఎంసీలను గతంలో కేసీఆరే డివైడ్ చేసి, 45 టీఎంసీలుగా చేశారని అన్నారు. పాలమూరుకు ఇప్పటికీ పూర్తిగా పర్యావరణం అనుమతులు రాలేదని,. పదేళ్ల పాటు పాలమూరు పూర్తి చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసింది కేసీఆర్ అని ధ్వజమెత్తారు. 90 శాతం పనులు పూర్తి అయితే, ఒక్క ఎకరాకు నీళ్లు ఎందుకు ఇయ్యలేదు? పాలమూరు మాత్రమే కాదు అన్ని ప్రాజెక్టులు తిరిగేందుకు మేము సిద్ధమేనని మంత్రి ఉత్తమ్‌అన్నారు. 2020కేఆర్ఎంబీ మీటింగ్ లో 45 టీఎంసీ తెలంగాణ కు సరిపోతాయని కేసీఆర్ ఒప్పుకున్నందుకు ముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

లెక్కలు తిస్తే.. విషయం తెలుస్తుంది

కేసీఆర్ మాట్లాడితే కాంట్రాక్టర్లు అంటున్నాడు. మొత్తం లెక్కలు తిస్తే అసలు

...:: మిగతా 2లో



సోనియా, రాహుల్‌కు నోటీసులు

కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఆ నోటీసులలో వారిని కోరింది.


7



సర్... తప్పుల తడక

తమ రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) తప్పుల తడకగా ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివర్ణించారు. కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీ చెప్పినట్లు ఆడుతోందని ఆమె ఆరోపించారు.

7



అపరేషన్ సిందూర్ నుండి దేవుడే కాపాడాడు

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌ను దేవుడే కాపాడాడని పాక్ త్రివిధ దళాల అధిపతి అసీం మునీర్ వ్యాఖ్యానించారు. ఈనెల మొదట్లో ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఉలేమాల జాతీయ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

7



జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేం

- పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు
- మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్22: జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. విభనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో 80కి పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. ఎంసీహెచ్ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా ఆ నివేదికను ఇంతవరకు బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. భౌగోళికంగా, జనాభాపరంగా పునర్విభజన జరగలేదని ధర్మాసనం వద్ద విన్నవించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది గత బుధవారమే కోర్టుకు వివరించారు. దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రక్రియ ముగిసినందున దీంట్లో కల్పించుకోలేమంటూ హైకోర్టు పిటిషన్లను కొట్టివేసింది.



బీఆర్ఎస్‌కు తోలు తప్ప కండలేదు!

- అందుకే కేసీఆర్ బయటకు వచ్చారు
- కుటుంబ రాజకీయాలే ఆ పార్టీ పతనానికి కారణం
- పాలమూరు-రంగారెడ్డిపై కేసీఆర్‌వి పచ్చి అబద్ధాలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజం

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 22: పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన కేసీఆర్ సర్కారుదే 'దద్దమ్మ ప్రభుత్వం' అని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతోందని, కండ కరిగిపోయి కేవలం తోలు మాత్రమే మిగిలిందని గ్రహించే, తన రాజకీయ మనుగడ కోసం కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం గాంధీ భవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కలిసి ఆయన

...:: మిగతా 2లో

రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు ఒకే గొడుగు కిందకు

- భూభారతి పోర్టల్‌తో అనుసంధానం
- ఒక్క క్లిక్‌తో రైతులకు పూర్తి భూ సమాచారం
- ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ రూపకల్పన
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- సీసీఎల్ఏ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్22 :- భూ పరిపాలన వ్యవస్థను మరింత పారదర్శకంగా వేగవంతంగా అందించడానికి రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే ఫ్లాట్ ఫామ్ మీదకు తీసుకువచ్చి భూభారతి పోర్టల్తో అనుసంధానం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే జనవరి నెలలో ఆధునీకరించిన ఈ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఒక్క క్లిక్‌తో రైతులకు పూర్తి భూ సమాచారం వచ్చేలా, ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ రూపకల్పన చేస్తామని అన్నారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాంపల్లిలోని

...:: మిగతా 2లో



విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ ఖరారు

- 71,387 మంది ఉద్యోగులకు ప్రయోజనం
- విద్యుత్ సంస్థలపై ప్రతి నెలా 9.39 కోట్ల అదనపు భారం
- ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్22 : విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ ఖరారు చేస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆమోదం తెలిపారు. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న ధరల సూచి ఆధారంగా ప్రతి సంవత్సరం జనవరి, జులై నెలలో డియర్ నెస్ అలవెన్స్ /డియర్ నెస్ రిలీఫ్ ను

...:: మిగతా 2లో





స్టార్టప్ వీసాలు నిలిపివేసిన కెనడా

తన దేశానికి వలసవచ్చిన పారిశ్రామికవేత్తలకు కొత్త వీసా కార్యక్రమాన్ని తయారు చేసేందుకు వీలుగా కెనడా తన బిజినెస్ ఇమిగ్రేషన్ వ్యవస్థలో కొంత భాగాన్ని నిలిపివేస్తోంది.

7

రాష్ట్రీయం

కేసీఆర్, హరీశ్‌రావు బరితెగించారు

మొదటిపేజీ తరువాయి

విషయం తెలుస్తుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. కేసీఆర్ 34 శాతం కావాలని అంటే మేము వచ్చాక 70శాతం వాటా కావాలని లేఖ రాశామని తెలిపారు. కేసీఆర్, హరీశ్ రావు ద్రోహం, కుట్రతో ఏపీకి నీళ్లు అప్పగించారని ఆరోపించారు. కేసీఆర్, హరీష్‌రావు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్లో ఏపీతో కుమ్మకై రోజుకు 3టీఎంసీ అప్పగించారని, అబద్ధాలు మాట్లాడటానికి హరీష్‌రావుకు నోరు ఎలా వస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులు ఆపించామన్నారు. నేను అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పాలి? పాలమూరు ఎందుకు పూర్తి చేయలేదు? అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాకు అన్యాయం చేసేందుకు కేసీఆర్ డిండికి అనుమతి ఇవ్వలేదని, కోమటిరెడ్డి పై కోపంతో బ్రహ్మనవెల్లి ప్రాజెక్టుపై కుట్ర చేశారన్నారు.



మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి పోటీలకు

ఎమ్మెల్యే గూడెం ఆర్థిక సహకారం

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 22 : మాస్టర్ అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలకు సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం బీహెచ్ఈఎల్ కమ్యూనిటీ సెంటర్ హాకీ గ్రౌండ్ లో నిర్వహించిన 4 జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన మాస్టర్ స్కూల్ పథకాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాస్టర్స్ అథ్లెటిక్స్ లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు విజయం సాధించి నేటి యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అరవై, డెబ్బై, ఎనభై ఏళ్ళ వయసులో క్రీడా పోటీల్లో పాల్గొనడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, మెట్టు కుమార్ యాదవ్, ఆదర్శ్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు వ్యతిరేకంగా

కాంగ్రెస్–కమ్యూనిస్టుల కుట్రలు

- **బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపణ**



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్22 : గ్రామీణ పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ - గ్యారెంటీ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్" పథకాన్ని వక్రీకరిస్తూ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయని బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. పేదలకు మేలు చేసే ప్రతి నిర్ణయాన్నీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుందనే కారణంతోనే వ్యతిరేకించాలన్న పడికట్టు భావజాలంతో కమ్యూనిస్టులు వ్యవహరిస్తున్నారని విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నేటి అవసరాలకు అనుగుణంగా మరింత సమర్థవంతంగా మార్చితే, అందులోని మంచిని చూడకుండా పేరు మార్చారంటూ విమర్శలు చేయడం దురుద్దేశపూరితమని ఆయన అన్నారు. మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యాన్ని కలగన్నారని గుర్తు చేస్తూ, గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమన్న ఆయన ఆశయాలను నెరవేర్చేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. పథకం పేరులో 'భారత్' ఉందని మతం వెతుక్కునే స్థాయికి కమ్యూనిస్టులు దిగజారారని తీవ్రంగా మండిపడ్డారు. సెక్యులరిజం అంటే ప్రతి పేరులో మతాన్ని వెదకడం కాదని, ప్రతి పౌరుడికీ సమానంగా మేలు చేయడమేనని కమ్యూనిస్టులు గ్రహించాలని సూచించారు. ఈ పథకం ఏ కులానికీ, మతానికీ ప్రత్యేకమైనది కాదని, గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ ఉపాధి, జీవనోపాధి కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. దీనిపై అపవాదులు మోపడం పేదలపై కుట్ర చేయడమేనని ఆరోపించారు. "వికసిత్ భారత్ - గ్యారెంటీ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్" ద్వారా గ్రామీణులకు ఉపాధి దినాలను 125 రోజులకు పెంచామని, అయినా తగ్గిపోతున్నాయంటూ కమ్యూనిస్టులు వితండవాదం చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాస్తవానికి అవినీతికి చెక్ పెట్టి గ్రామీణ వికాసాన్ని వేగవంతం చేసేలా ఈ పథకం రూపుదిద్దుకుందని వివరించారు. కూలీలను నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఎన్డీఏ కూటమి నేతలు స్పందించడం లేదంటూ జరుగుతున్న ప్రచారం అసత్యమని, పథకాన్ని సమగ్రంగా అధ్యయనం చేసినవారంతా దీనిని సమర్థిస్తున్నారని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ఈ పథకం సరైన దారి అని ప్రజలకు అర్థమైందన్నారు. బీజేపీ వ్యతిరేకతే లక్ష్యంగా మాట్లాడే కమ్యూనిస్టులకు తప్ప, ఈ పథకం ప్రయోజనాలు అందరికీ స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. పథకానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తామని కమ్యూనిస్టులు ప్రకటించడం వింతేనని, గతంలో వారు ప్రజలకు నిజంగా మేలు చేసిన ఉద్యమాలేమిటో ముందుగా గుర్తు చేసుకోవాలని విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. పేదలను రెచ్చగొట్టడం, కార్మికులను ఇబ్బందులకు గురిచేయడమే వారి రాజకీయమని ఆరోపించారు. ఈ పథకాన్ని ప్రజలే ముందుకు తీసుకెళ్లి, గ్రామీణులు తమ జీవితాలను మెరుగుపర్చుకుంటారని, కమ్యూనిస్టుల ప్రయత్నాలను ప్రజలే తిప్పికొడతారని ధీమా వ్యక్తం చేశారు.



టీజీఎస్కో షాప్‌ను సందర్శించిన మంత్రి సీతక్క

- **మేడారం జాతరలో స్టాల్ ఏర్పాటు చేయాలని సూచన**

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్22 : అబిడ్స్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంస్థ (టీజీఎస్కో) షాప్‌ను మంత్రి సీతక్క సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మంత్రి సీతక్కకు స్వాగతం పలికి, షాప్‌లోని వివిధ విభాగాలను వివరించారు. షాప్‌లో ప్రదర్శనకు ఉంచిన చేనేత కార్మికులు నేసిన చీరలను పరిశీలించిన మంత్రి సీతక్క, వాటి నాణ్యత, రంగులు, డిజైన్లపై ప్రశంసలు కురిపించారు. అనంతరం కొన్ని చేనేత చీరలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, టీజీఎస్కో షాప్‌కు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చేనేత కార్మికులు ఎంతో కష్టపడి, నైపుణ్యంతో, తరతరాలుగా వచ్చిన అనుభవాన్ని ఉపయోగించి అద్భుతమైన డిజైన్లతో చీరలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ లభిస్తున్న చీరలు సంప్రదాయానికి ప్రతీకగా ఉండటంతో పాటు, ఆధునిక మహిళలకు కూడా నచ్చే విధంగా ఉన్నాయన్నారు. రాబోయే సమక్కసారలమ్మ జాతరలో భక్తులకు అందుబాటులో ఉండేలా చేనేత చీరలను విక్రయించాలని, అందుకోసం అక్కడ ఒక చిన్న స్టాల్ ఏర్పాటు చేయాలనిటీజీఎస్కోను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆ ఉద్దేశంతోనే ఈ రోజు అబిడ్స్‌లోని షాప్‌ను సందర్శించామన్నారు. ఇక్కడి చీరలు తనకు ఎంతో నచ్చాయని, మంచి రంగులు, ఆకర్షణీయమైన డిజైన్లతో చేనేత వస్త్రాలకు నిజమైన గుర్తింపునిస్తున్నాయని మంత్రి సీతక్క అన్నారు. చేనేత కార్మికుల ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా వారి శ్రమకు, కష్టానికి గౌరవం ఇచ్చిన వారమవుతామని చెప్పారు. ప్రజలంతా ఇలాంటి వంటి ప్రభుత్వ ధ్యేయంతో నిర్వహిస్తున్న చేనేత వస్త్రాలయాలను సందర్శించి, పండుగలు, శుభకార్యాల సందర్భంలో ఇక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ప్రోత్సహించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

మరింత కష్టపడి పని చేయాలి

మొదటిపేజీ తరువాయి

సీఎం అన్నారు. కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు సరిగా పని చేయలేదని సీఎం అన్నారు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలోల 60 శాతం స్థానాలు సాధించినా, మంత్రులు, ఎమ్మెల్యేలు సమన్వయంతో పని చేస్తే రాబోయే పరిషత్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని సీఎం ఈ సందర్భంగా సూచించారు. పార్టీకి నష్టం కలిగేలా చేసినా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఉపేక్షించేది లేదని సీఎం ఈ సందర్భంగా హెచ్చరించినట్లు సమాచారం.

ఇంకా బలంగా పని చేయాలి

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి, పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్, అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణ, పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులతో చర్చించారు. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిద్దామని పేర్కొన్నారు. ప్రతి మండలంలో పార్టీ ప్రాముఖ్యతను పెంచడం, స్థానిక సమస్యల పరిష్కారంలో పునరుద్ధరణ సాధించడం లక్ష్యంగా ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

బీఆర్ఎస్‌కు తోలు తప్ప కండలేదు!

మొదటిపేజీ తరువాయి

మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పతనానికి కేసీఆర్ కుటుంబ రాజకీయాలే ప్రధాన కారణమని జూపల్లి ఆరోపించారు. "కొడుకు, అల్లుడు వ్యవహారశైలి వల్లే ప్రజల్లో ఆదరణ తగ్గిందని కేసీఆర్‌కు ఆలస్యంగా అర్థమైంది. అందుకే పార్టీని కాపాడుకోవడానికి ఇప్పుడు ప్రజల ముందుకు వస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేసినా ప్రజలు వారికి మూడింట ఒక వంతు సీట్లు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై ప్రజలు ఇప్పటికే స్పష్టమైన తీర్పు ఇచ్చారు" అని పేర్కొన్నారు. బలహీనమైన, రోజురోజుకూ దిగజారుతున్న పార్టీని కాపాడుకోవడానికి కేసీఆర్ ఫామ్ హౌస్‌ను వదిలి బయటకు వచ్చారు తప్ప.. పాలమూరు ప్రాజెక్ట్ లపై ప్రేమ కాదన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవడానికి కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారని అన్నారు. ఉమ్మడి పాలమూరు ప్రాజెక్ట్ లను గత కేసీఆర్ సర్కార్ నిర్లక్ష్యం చేసింది. కాలువలు పూర్తికాకుండానే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతికి అంకితం చేశారు. కానీ ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు.. 10 ఏండ్లలో ప్రాజెక్టులను పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కట్టిస్తామని చెప్పిన కేసీఆర్ పదేళ్లు పాలించి ఎందుకు పూర్తి చేయలేదని జూపల్లి ప్రశ్నించారు. రూ.8 లక్షల కోట్లు అప్పులు చేసినా కేసీఆర్ ఎకరా నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డిని సుప్రీంకోర్టులో తాగునీటి ప్రాజెక్టు అని కేసు వేసిన కేసీఆర్ ఇప్పుడు సాగునీటి ప్రాజెక్టు అని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. 299 టీఎంసీలు చాలు అని నాడు కేసీఆర్ ఎలా సంతకం పెట్టారని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ తిరస్కరించినట్లు కేసీఆర్ అసత్య ప్రచారాన్ని చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత కాంగ్రెస్ పాలనలోనే జూరాల నుంచి 70 టీఎంసీలకు మంజూరైందన్నారు. కేసీఆర్ పాలనలో మాటలు ఒకలా, పనులు మరోలా జరిగాయని జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేసిన వ్యక్తి కేసీఆర్" అని వ్యాఖ్యానించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు విషయమై కేసీఆర్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో చేసిన వాదనలు ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ఆ ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదని, కేవలం తాగునీటి అవసరాల కోసమేనని కోర్టులో చెప్పారని గుర్తు చేశారు. నీటి విధానాల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం అనేక తప్పిదాలు చేసిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు లభించిన నీటి హక్కులను పూర్తిగా వినియోగించుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారని అన్నారు. ఇతర రాష్ట్రాలతో చర్చలు, కేంద్రంతో ఒప్పందాల విషయంలో స్పష్టమైన వ్యూహం లేకపోవడం వల్లే రాష్ట్రానికి నష్టం జరిగిందని విమర్శించారు. నీళ్ల విషయంలో తీసుకున్న నిర్ణయాలే ఇప్పుడు తెలంగాణకు సమస్యలుగా మారాయని పేర్కొన్నారు. తాగునీటి కోసం పనులు మొదలు పెట్టవచ్చని 2025లో కోర్టు తీర్పు చెప్పింది. ఇరు రాష్ట్రాలు కలుపుకుని 811 టీఎంసీలు అని విభజన చట్టంలో ఉంది. నదీ పరివాహక ప్రాంతం ఉన్నంత మేరకు నీటి కేటాయింపులు జరగాలి. రాష్ట్రానికి 299 టీఎంసీలు చాలు 512 టీఎంసీలు ఏపీ వాడుకోవాలని పదేళ్లు కేసీఆర్ వదిలేశారని ఆరోపించారు. గతంలో అప్పటి సీఎం జగన్ వద్దకు వెళ్లి రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పడం తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధమని గుర్తుచేశారు. పదేండ్ల పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేని మీరు ఉన్నట్టుండి ఇప్పుడు ప్రేమ ఒలకబోస్తున్నారు.. అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ కేంద్ర ప్రభుత్వంతో అంటకాగి ఏనాడు తెలంగాణ రాష్ట్ర హక్కుల గురించి కొట్లాడలేదు.. సఖ్యత ఉండి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో విఫలమయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో రెండేళ్ల అయిందని, మరో మూడేళ్ల సమయం ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరో రూ.4050 వేల కోట్లు కావాలని పర్యావరణ అనుమతులు తీసుకుంటే మన నీళ్లు మనం వాడుకునే పరిస్థితి ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై స్పష్టమైన లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, పర్యావరణ అనుమతులు సాధించి తెలంగాణ రైతాంగానికి నీరందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత చర్యల వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఆయన వివరించారు.

ప్రతిపక్ష పార్టీగా మద్దతు ఇవ్వండి

దేశంలో తెలంగాణ అంతర్భాగం మేము ఏదైనా పొరపాటు చేసి ఉంటే ప్రతిపక్ష పార్టీగా మాకు మద్దతు ఇవ్వండి అని మంత్రిపొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్‌అధినేత కేసీఆర్‌ను కోరారు. సలహాలు సూచనలు ఇవ్వాలని అనేక సార్లు కోరామని, మేము ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. అందుకే మాకు ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. ఉప ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో మాకు పట్టం కట్టారన్నారని అన్నారు. తోలు తీసే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రజలకు మాత్రమే ఉందని మంత్రి గుర్తు చేశారు.

విద్యుత్ ఉద్యోగులకు

17.651 శాతం డీఏ ఖరారు

మొదటిపేజీ తరువాయి

సమీక్షిస్తూ విడుదల చేస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 1-7- 2025 నుంచి అమలయ్యేలా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు డీఎ/డిఆర్ ను 17.651 శాతంగా ఖరారు చేశారు. తాజా ఉత్తర్వులతో విద్యుత్ సంస్థల పరిధిలోనికి 71,387 వేల మంది ఉద్యోగులు, ఆర్టిజెన్లు, పెన్షనర్లు లబ్ది పొందనున్నారు. పెంచిన డీఏ ప్రకారం టీజీ ట్రాన్స్ కోలో 3,036 మంది ఉద్యోగులకు, 3,769 మంది ఆర్టిజన్లకు, 2,446 మంది పెన్షనర్లకు మొత్తంగా 9,251 మందికి లబ్ది చేకూరనుంది. జెన్ కో విషయానికి వస్తే 6,913 మంది ఉద్యోగులకు 3,583 మంది ఆర్టిజన్లకు, 3,579 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. ఎస్పీడీసీఎల్ లో 11,957 మంది ఉద్యోగులకు 8,244 మంది ఆర్టిజన్లకు, 8,244 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. ఎన్పీడీసీఎల్ పరిధిలో 9,728 మంది ఉద్యోగులకు 3,465 మంది ఆర్టిజన్లకు, 6,115 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. మొత్తంగా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లు కలిపి 71,387 మందికి లబ్ది చేకూరనుంది.

రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు

ఒకే గొడుగు కిందకు

మొదటిపేజీ తరువాయి

సీసీఎల్ఏ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వివిధ విభాగాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ పరిపాలనకు కేంద్రమైన సీసీఎల్ఏ కార్యాలయం నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్‌కు ధీటుగా ఆఫీసును ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో మరోసారి కార్యాలయాన్ని తనిఖీ చేస్తానని, అప్పటివరకు కొంతమార్పు కనిపించాలని అన్నారు. దశాబ్దాల క్రితం ప్రభుత్వం వివిధ అవసరాల కోసం ప్రయివేటు వ్యక్తుల నుంచి భూ సేకరణ జరిపిందని, ఇప్పటికీ కొన్ని భూములు ప్రయివేటు వ్యక్తుల పేరు మీదే ఉన్నాయని, ఇవన్నీ కూడా రికార్డులలో మార్చాలని, అలాగే అసైన్డ్ , భూధాన్ భూములపై సమీక్షతో పాటు కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యోగులపై విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఏ విభాగంలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి? కోర్టు కేసులన్నింటిపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా నిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయాలు ఒకే మోడల్‌గా ఉండాలని ఇందుకు సంబంధించిన డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, సీసీఎల్ఏ ఇన్‌ఛార్జి కార్యదర్శి మంధా మకరంద్, ఎన్ఐసీ ఎస్ఐఓ ప్రసాద్, విజయ్‌మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





2029 అసెంబ్లీ బరిలో ఉంటాం

- **నా మనసు తీవ్రంగా గాయపడింది**
- **ఇక బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు**
- **జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

ప్రతిపక్షం, జోగులాంబ గద్వాల్, డిసెంబర్ 22: 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా బరిలో ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉండటమే తమ లక్ష్యమని ఆమె తెలిపారు. జాగృతి జనంబాటలో భాగంగా గద్వాల్ జిల్లాలో నిర్వహించిన ప్రెస్‌మీట్ లో కవిత పలు కీలక అంశాలపై ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలోనూ 'మన ఊరు-మన ఎంపీ' కార్యక్రమం ద్వారా ప్రజల్లోనే ఉన్నానని, పార్టీలోనే తనపై కుట్ర చేసి ఓడించినా ప్రజల కోసం పని చేయడం ఆపలేదని చెప్పారు. తన మనసు తీవ్రంగా గాయపడిందని, ఇక బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. గద్వాల్ జిల్లాలో అక్షరాస్యత అత్యంత దయనీయ స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేసిన కవిత, ముఖ్యంగా మహిళల అక్షరాస్యత 39 శాతం, కొన్ని మండలాల్లో 23 శాతం మాత్రమే ఉండటం బాధాకరమన్నారు. 70 ఏళ్లుగా ఒకే కుటుంబానికి అధికారం ఇస్తే జిల్లాకు జరిగిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. అక్షరాస్యత పెంచేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇసుక మాఫియా కారణంగా రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, సీఎం ఫోటోతోనే ఇసుక దందా సాగుతోందని ఆరోపించారు. ఇది ముఖ్యమంత్రికి తెలియకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని, తెలిసే జరుగుతుంటే బాధ్యత వహించాలని అన్నారు. నెట్టెంపాడు, ఆర్డీఎస్, తుమ్మిళ్ల ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. తుమ్మిళ్లలో మూడు మోటార్లకు బదులు ఒక్కటే నడుస్తోందని, కాలువల విస్తరణ లేదా పైప్‌లైన్ ద్వారా సమస్య పరిష్కారం సాధ్యమని సూచించారు. చేనేత కార్మికులు, విత్తన పత్తి రైతులు, రైతుల కొనుగోలు కేంద్రాలు, ఆసుపత్రుల దుస్థితి, గురుకులాల సమస్యలు, జూరాల ప్రాజెక్ట్‌లో మట్టి పేరుకుపోవడం వంటి అంశాలపై కూడా ఆమె ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. గద్వాల్‌లో ఉన్నప్పటికీ వైద్యం కోసం కర్నూల్ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. రాజకీయ మార్పు వచ్చినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రశ్నించే నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని కవిత పిలుపునిచ్చారు. గద్వాల్ జిల్లాలో జాగృతి పటిష్టమైన టీమ్‌ను ఏర్పాటు చేసి ప్రతి సమస్యపై పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

అలంపూర్‌లో ప్రత్యేక పూజలు

జాగృతి జనంబాటలో భాగంగా అలంపూర్‌లోని జోగులాంబ శక్తిపీఠంలో కల్వకుంట్ల కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు.

“




పార్టీ, పదవుల కన్నా నమ్మిన ప్రజలే నాకు ముఖ్యం. పదవులు అలంకారం కాదు బాధ్యత. రాష్ట్రంలో శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నిస్తే సహించను. సంఘ విద్రోహులకు వైసీపీ కొమ్ము కాస్తోంది. అధికారులకు మళ్లీ చెబుతున్నా వైసీపీ మళ్లీ రాదు. పిల్లలకు కులాలను అంటగట్టి రాజకీయం చేస్తున్నారు. పిఠాపురం నుంచి పార్టీ నిర్మాణ ప్రక్రియకు శ్రీకారం చుట్టాం.

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్

రాష్ట్రీయం

కేసీఆర్ లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పాలి

- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్ డిసెంబర్ 22 : కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లేవనెత్తిన అంశాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఆ అంశాలకు సమాధానాలు చెప్పకుండా చిట్ చాట్‌లు, వ్యక్తిగత దూషణలతో తప్పించుకోవడం సంకుచిత, మరుగుజ్జు మనస్తత్వానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హిమాలయాలంత ఎత్తయిన మనస్తత్వంతో రాష్ట్ర హితాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడితే, రేవంత్ రెడ్డి స్ట్రీట్ రౌడీలా చీప్ భాషలో మాట్లాడారని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరగనివ్వబోమని కేసీఆర్ స్పష్టంగా చెప్పినందుకే ముఖ్యమంత్రి అంత ఆగ్రహం వ్యక్తం చేశారని, ఫ్రస్టేషన్‌లో అర్థంలేని వ్యాఖ్యలు చేశారని అన్నారు. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి ద్రోహిగా నిలబడ్డారని, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారని ఎద్దేవా చేశారు. రెండేళ్లు గడిచినా పెన్షన్లు ఎందుకు పెంచలేదని, ఎన్నికల సమయంలో ప్రకటించిన 2,500 రూపాయల మహాలక్ష్మి పథకం ఏమైందని ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ప్రశ్నించారని గుర్తు చేశారు. నిధులు సేకరించడంలో అనుభవం ఉందని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. ఆ అనుభవం వాటాలకు, లూటీలకు, దోపిడీలకే పనికొస్తుందా అని విమర్శించారు. ఫార్మాసిటీ ప్రాధాన్యతను కేసీఆర్ వివరంగా వివరించారని, అయినా ప్రభుత్వం సమాధానం చెప్పలేదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక అరాచకత్వం జరిగిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలను హరీశ్ రావు ఖండించారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ సమ్మిట్‌లో టోనీ బ్లెయిర్, సుబ్బారావు వంటి ప్రముఖులు తెలంగాణ అభివృద్ధిని ఎలా ప్రశంసించారో గుర్తు చేశారు. రాజకీయాల కోసం రాష్ట్ర పరువు తీస్తున్నారని, రాష్ట్ర ప్రగతిని దెబ్బతీస్తున్నారని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత పార్టీ నాయకులనే తొక్కుకుంటూ ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డని, పీసీసీని 50 కోట్లకు కొన్నాడని కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నంలో లంచం ఇస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన వ్యక్తి నిజాయితీ గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. చొక్కాలు మార్చినంత సులువుగా పార్టీలు మార్చిన వ్యక్తికి సిద్ధాంతాలు, నైతికత ఎక్కడున్నాయని ప్రశ్నించారు. వ్యవసాయ రంగంలో బీఆర్ఎస్ సాధించిన విజయాలను హరీశ్ రావు వివరించారు. మల్లన్నసాగర్, రంగనాయక్ సాగర్, అనంతగిరి కింద పండిన పంటలు కాళేశ్వరం వల్లే సాధ్యమయ్యాయని చెప్పారు. 2024 డిసెంబర్‌లో డీపీఆర్ తిరిగి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. 45 టీఎంసీలు చాలని కేంద్రానికి లేఖ రాసింది ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు ప్రాజెక్టు 90 శాతం పనులు పూర్తయ్యాయని, కావాలంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.







ముగిసిన రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటన

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్22: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది. సోమవారం హకీం పేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వీడ్కోలు పలికారు. వీడ్కోలు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు.

సర్పంచులు, వార్డు సభ్యులు బాధ్యతగా పనిచేయాలి

- ధైర్యంగా ముందుకు సాగాలి: మంత్రి సీతక్క

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరబాద్, డిసెంబర్22: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది నేడు పదవి బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు, వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన దిశగా బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. గ్రామాలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్న మంత్రి, సర్పంచులు వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేస్తేనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపే నాయకత్వం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తుందని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.





ఇద్దరు ఐఏఎస్ అధికారులకు పదోన్నతి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్22: తెలంగాణ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు నవీన్ మిట్టల్, ఎం.దాన కిశోర్లకు అపెక్స్ స్కేల్ (లెవల్ 17)కు పదోన్నతి కల్పిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదోన్నతులు 2026 జనవరి 1 నుంచి లేదా వారు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. పదోన్నతులు, అధికారుల పోస్టింగ్లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుతం ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న నవీన్ మిట్టల్ను అదే శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, ఎల్ఈటీ, ఎఫ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఎం.దాన కిశోర్ను కూడా అదే శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగించనున్నారు. ఈ మేరకు సోమవారం జనరల్ అడ్మినిస్ట్రేషన్ (స్పెషల్ఏ) శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గవర్నర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ఈ ఉత్తర్వులను విడుదల చేశారు.

కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 22: బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్ బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్ బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్ బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్‌రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ దృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఫుట్ బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.



'పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక'

- పుస్తకాన్ని విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్22: గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల విధులు, బాధ్యతలకు సంబంధించి సమగ్ర సమాచారంతో రూపొందించిన గ్రామ 'పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక'ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామ పంచాయతీల విధులు, బాధ్యతలకు సంబంధించి 292 పేజీలతో తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఈ పుస్తకాన్ని రూపొందించింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

యూరియా యాప్ రైతుల కోసమే

- రెండేళ్లలోనే రైతు ప్రభుత్వంగా పేరు
- కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల ఘాటు వ్యాఖ్యలు



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్22 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో 'రైతు ప్రభుత్వం'గా పేరు తెచ్చుకున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. యూరియా సరఫరాలో ప్రవేశ పెట్టనున్న యాప్ రైతుల సమయాన్ని ఆదా చేయాలనే సదుద్దేశంతోనేనని, రైతులను మోసం చేయాలన్న ఉద్దేశం ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. మేము చేసే మంచి పనులు కూడా కొందరికి మోసంలా కనిపిస్తున్నాయి అని విమర్శించారు. ఆదివారం కేసీఆర్‌చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఘుటాగా స్పందించారు. యూరియా ఎక్కడి నుంచి వస్తుంది? ఎలా సరఫరా అవుతుంది? అనే కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, లేకపోతే స్వార్థ రాజకీయాల కోసమే విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మొదటి రెండు పంటకాలాల్లో యూరియా సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వం నిర్వహించిందని గుర్తుచేశారు. మూడో పంటకాలంలో కేంద్రం నుంచి కేటాయింపులు అనుకున్న సమయంలో రాకపోవడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అయితే వానాకాలం 2024లో 9.66 లక్షల మెట్రిక్ టన్నుల వినియోగం ఉంటే, 2025లో దానికంటే 13 వేల మెట్రిక్ టన్నులు ఎక్కువగా, మొత్తం 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నప్పటికీ, ప్రతిపక్ష నాయకులు కావాలనే రైతుల్లో భయాన్ని కలిగించేలా మాట్లాడడంతో ఒకేసారి కొనుగోళ్లకు పరుగులు తీసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేకాకుండా కొందరు యూరియాను పక్కదారి పట్టించిన ఘటనలు కూడా తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. ఈ మోసాలను ప్రభుత్వంపై నెట్టివేసి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన ప్రయత్నాలను గ్రామీణ ప్రజలు తిరస్కరించారని స్పష్టం చేశారు.

స్కాలర్ షిఫ్ బకాయిలు రూ.365 కోట్లు విడుదల




ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్22: రాష్ట్రంలోని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖలకు సంబంధించిన రూ. 365.75 కోట్ల స్కాలర్ షిప్ బకాయిలను ఆర్థికశాఖ తాజాగా విడుదల చేసింది. వీటిల్లో ఎస్సీ సంక్షేమ శాఖకు రూ. 191.63 కోట్లు, గిరిజన సంక్షేమ శాఖకు రూ. 152.59 కోట్లు, అలాగే బీసీ సంక్షేమ శాఖకు రూ. 21.62 కోట్లు నిధులను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గత ప్రభుత్వ హయాం నుంచి పెండింగ్ లో ఉన్న బకాయిలన్నీ పూర్తిగా విడుదల చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా విద్య విషయంలో రాజీ పడేది లేదని పేర్కొన్నారు. తెలంగాణలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆయా శాఖలకు సంబంధించిన స్కాలర్ షిప్ బకాయిలను ఆర్థిక శాఖ తాజాగా విడుదల చేసింది. ఈ మేరకు రూ.365.75 కోట్లను విడుదల చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందులో అత్యధికంగా ఎస్సీ సంక్షేమ శాఖకు రూ. 191.63 కోట్లు, అలాగే గిరిజన సంక్షేమ శాఖకు రూ. 152.59 కోట్లు, బీసీ సంక్షేమ శాఖకు రూ. 21.62 కోట్లు నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న బకాయిలన్నీ పూర్తిగా విడుదల చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలోని ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లను అందిస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం విద్యార్థుల నుంచి ప్రస్తుతం దరఖాస్తులను స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తుది గడువును డిసెంబర్ 31 వరకు నిర్ధారించింది. ఎస్సీ విద్యార్థులకు ప్రస్తుత విద్యా సంవత్సరం 202526కి గానూ ఈ ఉపకార వేతనాలను త్వరలో ఖాతాల్లో జమ చేయనున్నట్లు స్పష్టం చేసింది.

మహిళపై అత్యాచారయత్నం

- యువకులను చితకబాదిన స్థానికులు

ప్రతిపక్షం, మహబూబాబద్, డిసెంబర్22: తెలంగాణ మహబూబాబాద్ ఇనుగుర్తి మండల పరిధిలోని ఓ రైస్ మిల్లులో దారుణం చోటు చేసుకుంది. రైస్ మిల్లులో పని చేస్తున్న మహిళపై బీహార్‌కు చెందిన యువకులు అసభ్యకరంగా ప్రవర్తించారు. ఓ మహిళ రైస్ మిల్లులో పని చేస్తుంటుంది. అయితే ఇటీవల సదరు మహిళ మిల్లులో పని చేస్తుండగా, బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులు ఆమెపై కన్నేశారు. ఒంటరిగా ఉన్న సమయంలో రైస్ మిల్ లోకి చొరబడి ఆమెపై అత్యాచార యత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా షాకైన ఆ మహిళ తీవ్రంగా ప్రతిఘటించింది. వారి నుంచి తప్పించుకుని స్థానికులకు విషయం తెలియజేసింది. స్థానికులు యువకులను పట్టుకుని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు..కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



జ్ఞానం ఉనికికి అర్థాన్ని ఇస్తుంది

- గీతంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవంలో ప్రొఫెసర్ కన్నన్

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 22 : జ్ఞానం ఉనికికి అర్థాన్ని ఇస్తుందని, మానవులను అన్ని ఇతర జాతుల నుంచి వేరు చేస్తుందని ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ వ్యాఖ్యానించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత, గణాంక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను ప్రారంభించారు. జ్ఞానం జీవితాన్ని సౌకర్యవంతంగా చేయడమే కాకుండా నాగరితను నిలబెట్టి మానవాళిని శాశ్వతంగా ఉంచే సామర్థ్యాన్ని కలిగి ఉందని డాక్టర్ కన్నన్ నొక్కి చెప్పారు. మానవ జ్ఞానం నాగరికతకు, విశ్వాసానికి రెండింటికీ ఉద్దేశ్యాన్ని ఇవ్వగల అత్యంత శక్తివంతమైన సాధనంగా ఆయన అభివర్ణించారు. 'పూర్ణాంక కారకం, ఫోరియర్ పరివర్తన, క్వాంటం అల్గోరిథంలు' అనే అంశంపై ప్రొఫెసర్ కన్నన్ ఉపన్యసించారు. క్వాంటం ఫ్యాక్టరింగ్ లో ఉన్న కీలక దశలను ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ వివరించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా సభాధ్యక్షత వహించి, అతిథిని సత్కరించారు. కార్యక్రమ లక్ష్యాన్ని గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్ వివరించారు. గణిత శాస్త్ర ఆలోచన మానవ డీఎన్ఏ, సంస్కృతిలో లోతుగా పొందుపరచబడిందని ప్రొఫెసర్ వంశీ కృష్ణ నార్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కుమ్మరి, విద్యార్థి సమన్వయ కర్తలు సహస్ర దీప, సుష్మిక తదితరులు పాల్గొన్నారు. ముత్తంగిలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకు చెందిన దాదాపు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై, ఈ వేడుకలకు మరింత శోభను జోడించారు.

ఆరోగ్యం, విద్య ప్రజా ప్రభుత్వం ఎజెండా

- గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించండి
- డయాగ్నస్టిక్స్ విఫలమైతే వ్యవస్థ కుప్పకూలుతుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- విజయ మెడికల్ సెంటర్ వైద్య సేవల ప్రారంభం



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్22: ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి సామాన్య జనుల సమస్యల పరిష్కారం లక్ష్యంగామా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అదే మా ఎజెండా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం బేగంపేటలోని హోటల్లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రెండవ శ్రేణి నగరాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో దయాగ్నస్టిక్స్ సెంటర్స్ ప్రారంభించాలని విజయ మెడికల్ సెంటర్ నిర్ణయించడం అభినందనీయమని, వారు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, అన్ని రకాల పరీక్షలను చేయాలని అందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. కొన్ని దశాబ్దాల క్రితమే లేజర్ వైద్యం ద్వారా మ్యాక్సీవిజన్ కాసు ప్రసాద్ రెడ్డి తన జ్ఞానాన్ని సమాజానికి ఇచ్చారు అని వివరించారు. సూర్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, వేలు ముగ్గురు బాల్య స్నేహితులు కొన్ని దశాబ్దాల పాటు కలిసి ఉండటమే కాదు విజయవంతంగా వ్యాపారం నిర్వహిస్తుండడం అభినందనీయం అన్నారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థలో కీలకమైన తొలి రక్షణ అడుగును బలోపేతం చేసే ప్రయత్నమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. డయాగ్నోస్టిక్స్ సక్రమంగా పనిచేస్తే ఎలాంటి హడావిడి ఉండదని, కానీ అవి విఫలమైతే మొత్తం వ్యవస్థే కూలిపోతుందని అన్నారు. ఆరోగ్యం లేకుండా గౌరవం ఉండదని, గౌరవం లేకుండా నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రజా ఆరోగ్యాన్ని మౌలిక అంశంగా తీసుకుని ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వెలుపల ప్రాంతాల్లో నాణ్యమైన డయాగ్నోస్టిక్ సదుపాయాల విస్తరణ కీలకమన్నారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ వంటి జిల్లాలకు అధునాతన డయాగ్నోస్టిక్ సదుపాయాలు చేరితే ప్రజలపై పడే ఆర్థిక, మానసిక భారంతగ్గుతుందని అన్నారు. ఆధునిక వైద్యం ప్రారంభ దశలో వ్యాధి గుర్తింపుపై ఆధారపడి ఉంటుందని, విశ్వసనీయమైన డేటా లేకుండా ప్రజా ఆరోగ్య ప్రణాళికలు సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యం కొందరికే పరిమితమైన హక్కు కాదని, ప్రజా సంపదగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. వ్యాధిని చికిత్స చేయడమే కాదు, ముందే అంచనా వేసే దిశగా ప్రభుత్వ విధానం ఉందన్నారు. ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేసే ప్రతి ప్రయత్నానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.



భూ పరిపాలన వ్యవస్థకు సంబంధించి జనవరిలో ఆధునీకరించిన డిజిటల్ వ్యవస్థను తీసుకురానున్నాం, రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే ప్లాట్‌ఫామ్ కిందకి తీసుకొచ్చి "భూభారతి"తో లింక్ చేస్తాం. ఆధార్‌తో లింకైన ఫోన్ నంబర్‌తో లాగిన్ అవగానే ఒక్క క్లిక్‌తో భూముల సమాచారం వస్తుంది. సర్వే నంబర్లకు మ్యాప్‌ను రూపొందిస్తున్నాం.

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రాలపై 'ఉపాధి' భారం

వీబీ జీ రామ్ జీ బిల్లును గురువారం లోక్‌సభ ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదం కూడా లభించింది. అయితే కొత్త చట్టమేమీ కాదు.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 పేరుతో నిన్నటి వరకు అమలులో ఉన్నదే. రాష్ట్రపతి ఆమోదంతో కొత్త పేరు అమలులోకి వస్తుంది. అందులో ఏ అంశాలున్నాయనే విషయం పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదు. గ్రామాలలో ఉన్న పేదలకు ప్రత్యేకించి వ్యవసాయ కూలీలకు ఈ చట్టం ఉపాధిని కల్పిస్తున్నది. దాని మీద ఎన్నో చర్చలు జరిగాయి. విమర్శలు, ప్రతి విమర్శలు మరెన్నో వచ్చాయి. అయితే ఈ చట్టంలో గతంలో ఉన్న ముఖ్యమైన అంశం మారిపోతున్నది. అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా విషయం. గతంలో ఈ పథకం బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే. కానీ కొత్త చట్టం ద్వారా రాష్ట్రాలపై కూడా భారం పడనున్నది. సవరించిన చట్టం ప్రకారం బడ్జెట్‌లో 60 శాతం కేంద్రం నుంచి, 40 శాతం రాష్ట్రాలు భరించాల్సి ఉంది. ఇంకా కూలీల శ్రమ, యంత్రాల వాడకం పైన కూడా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. అంతేకాకుండా అత్యంత ముఖ్యమైనది, కూలీల డిమాండ్‌ను బట్టి కాక, ప్రభుత్వాల నిర్ణయాలను బట్టి పనులను కల్పిస్తారు. గతంలో కనీసం వంద రోజుల పని దినాలను కల్పించాల్సి ఉంది. కాని దానిని 125 రోజులకు పెంచారు. ఇది కేవలం కంటితుడుపు మాత్రమే. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వాలు ఆ వాటాను కల్పించకపోతే, ఆ పథకం అమలు సాధ్యం కాదు. ఇప్పటికే చాలా పథకాల్లో ఇటువంటి షరతులు విధించి, పథకాలనే నిలిపివేసిన ఘటనలున్నాయి. ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం అందులో భాగమే. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాలు తమ బడ్జెట్‌ల ద్వారా అమలులో ఉన్న పథకాలనే కొనసాగించలేని పరిస్థితిలో ఉన్నాయి. ఉద్యోగుల జీతాలు, పెన్షన్‌లను సరైన సమయంలో చెల్లించలేని దీనస్థితిలో ఉన్నాయి. వాటికితోడు ఎన్నికల్లో గెలవడానికి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకోకుండా చేసిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వాలకు గుదిబండలుగా మారిపోయాయి. వీటన్నింటిని నిర్వహించడానికి బ్యాంకులనుంచి అప్పులు తీసుకోవడానికి రిజర్వు బ్యాంకు అనుమతి కోసం విరామం లేకుండా ప్రయత్నిస్తున్నాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిన తర్వాత కూలీలలో వేతనం డిమాండ్ పెరిగిందని, తమ పొలాల్లో పని చేయడానికి ముందుకు రావడం లేదని వాళ్లు వాదిస్తున్నారు. ఓట్లు గాని, ఇతర ఏ రాజకీయ ప్రయోజనాలకు గానీ ఈ వర్గమే ఆధారం. అందువల్ల ఈ పథకానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టడమంటే ఆధిపత్య కులాలకు, వర్గాలకు అండగా నిలబడడమే. దీని వల్ల బీజేపీ ఆధిపత్య కులాల్లో బలాన్ని స్థిరం చేసుకోవడానికి వీలవుతుంది. బెంగాల్‌లో నూటికి 50శాతం మంది ఎస్‌సీలు, ఎస్‌టీలు, ముస్లింలు ఉన్నారు. వీళ్లంతా భూమిలేని నిరుపేదలే. దాని వల్ల ఈ వర్గాలకు వ్యతిరేకింగా మధ్య తరగతి వర్గం కూలీలను సమీకరించే పనిలో పడ్డారు. అందుకే ఈ చట్టం ద్వారా మరో ప్రయోజనం పొందాలని పథకం వేశారు. అదే పేరు మార్పు. అందులో నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించి, రామ్ పేరును చేర్చడం రెండో ప్రయోజనం. ఎందుకంటే ఇక్కడ పరోక్షంగా ముస్లింల మీద వ్యతిరేకత రెచ్చగొట్టడం. మహాత్మా గాంధీ పేరును తొలగించడం వల్ల జరిగే చర్చలో పరోక్షంగా ముస్లింల విషయాన్ని చేర్చి తమకు అనుకూలంగా దీనిని మలుచుకోవడంలో సఫలీకృతం కావాలని ఆలోచన చేస్తున్నారు. మహాత్మాగాంధీ పైన బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ వర్గాలకు మొదటి నుంచి సదాభిప్రాయం లేదు. అది మహాత్మా గాంధీ హత్యతోనే బయట పడింది. అదే విధంగా మహాత్మా గాంధీ హత్యానంతరం ఆర్‌ఎస్‌ఎస్ శ్రేణులు మిఠాయిలు పంచుకున్నాయని అప్పటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గోల్వాల్కర్‌కు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారు. అంతేకాకుండా 2014లో అప్పటి బీజేపీ ఎంపీ సాక్షి మహారాజ్ నాథ్‌రామ్ గాడ్సే జాతీయ వీరుడు అని ప్రకటించారు. అదే విధంగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన నాయకుడు రాజ్‌భయ్యా నాథ్ గాడ్సేను సమర్థిస్తూ మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. జి రామ్ జి పేరును బాగా ప్రచారం చేయడం ద్వారా మరో ప్రయోజనాన్ని ఆశిస్తున్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం మీద విమర్శలు రాముని మీదికి మళ్లించి, వీళ్లంతా రాముని వ్యతిరేకులు, హిందూత్వ వ్యతిరేకులు అని చెప్పడం ద్వారా హిందూ భక్తులను కూడా ఇందులో భాగస్వాములను చేసి, దానిని సంఘటితం చేయాలనుకుంటున్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా వారి హిందూత్వ ఎజెండా ఉచ్ఛస్థాయికి చేరింది. అంతిమంగా హిందూత్వ భావాలను తమ ఎన్నికల ప్రయోజనాలకు వినియోగించుకొని ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. నూటికి ఇరవై మందిగా ఉన్న ఉన్నత ఆదాయ వర్గాలను తమ గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ప్రభుత్వాలను తారుమారు చేసే పథకాన్ని అమలు చేస్తున్నారు.

ప్రతిపక్షం

హైదరాబాద్,

మంగళవారం
23.12.2025

భారత కార్మికుల పోరాటం; గతం, ప్రస్తుతం, భవిష్యత్తు

భారతదేశంలో కార్మిక హక్కుల పోరాట చరిత్ర బ్రిటిష్ వలస పాలనలోనే మూలాలు కలిగి ఉంది. పనిముట్టుగా చూడబడే పీడనా వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికులు తిరగబడ్డారు. స్వాతంత్ర్యం తర్వాత, వారి రక్తం-చెమట ఫలితంగా 41 కార్మిక చట్టాలు రూపొందించబడ్డాయి. కనీస వేతనం, 8 గంటల పనిదినం, భద్రతా షరతులు, సామూహిక బేరీదారీ హక్కు, తొలగింపుపై నియంత్రణ వంటి మౌలిక హక్కులు ఈ చట్టాల ద్వారా సంపాదించబడ్డాయి.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

అయితే, 2019లో ఒక పెద్ద మార్పు సంభవించింది. 'సరళీకరణ' మరియు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో, 41 చట్టాలలో 29ను రద్దు చేసి, మిగిలిన 12 ప్రాతిపదికన నాలుగు కొత్త 'లేబర్ కోడ్లు' తీసుకువచ్చారు. ఇవి: (1) వేతన కోడ్, (2) పారిశ్రామిక సంబంధాలు కోడ్, (3) సామాజిక భద్రత కోడ్, (4) వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితులు కోడ్. ఈ మార్పు కార్మిక ప్రతినిధులతో సంప్రదింపులు లేకుండా, ఏకపక్షంగా చేపట్టబడినందున, దేశంలోని కార్మికులు వ్యతిరేకిస్తున్నారు.

కొత్త కోడ్ల ప్రధాన సమస్యలు:

సంఘటన శక్తిపై దాడి: సంఘం గుర్తింపు కోసం ఇప్పుడు ఒక యూనిట్ కాకుండా మొత్తం పరిశ్రమ/ఎస్టాబ్లిష్మెంట్లో 51 శాతం మంది కార్మికుల మద్దతు అవసరం. ఇది కార్మిక సంఘాలు ఏర్పాటు చేయడాన్ని చాలా కష్టతరం చేస్తుంది.

ఓవర్ టైం మరియు ప్రయోజనాల కోల్పోవడం: (ఓవర్ టైం) పని గంటలను పెంచే అవకాశం కల్పించడం వల్ల ఆరోగ్యం, కుటుంబ జీవితం ప్రభావితమవుతుంది. గ్రాట్యూటీ అర్హతను 5 సంవత్సరాలకు పెంచడం వల్ల చాలా మంది కార్మికులు, ముఖ్యంగా తాత్కాలిక కార్మికులు, ఈ ప్రయోజనం నుండి వైదొలగబడతారు.

అస్థిర ఉద్యోగాల పెరుగుదల: 'ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్' (నిర్ణీత కాల ఉద్యోగం)ను సులభతరం చేయడం వల్ల కాంట్రాక్ట్ ఉద్యోగాలు పెరిగి, శాశ్వత ఉద్యోగాలు తగ్గే ప్రమాదం ఉంది.

చిన్న సంస్థల్లో రక్షణ తగ్గుదల: కొన్ని నిబంధనలు (ఉదా: భద్రత) ఇప్పుడు 40 మంది కంటే ఎక్కువ మంది ఉన్న సంస్థలకు మాత్రమే వర్తిస్తాయి, చిన్న యూనిట్లలోని వేలాది కార్మికులు ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు నష్టం చేస్తాయి.

కార్మిక న్యాయం బలహీనపడటం: వివాదాల పరిష్కారం 'సమధానం' (కంపోజిషన్) వైపు మొగ్గు చూపడం వల్ల కార్మికుల కోర్టుల ప్రాముఖ్యత తగ్గుతుంది.

కార్మిక సంఘాలకు సూచనలు: ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కార్మిక సంఘాలు వ్యూహాత్మకంగా పనిచేయాలి.

విస్తృత ఐక్యత: వృత్తి, రాజకీయ మతభేదాలు మరచి, అన్ని రంగాల (ఫ్యాక్టరీ, ఐటీ, వ్యవసాయం) కార్మికులను ఒకే ప్లాట్ఫారమ్ కిందకు తీసుకురావాలి.

చట్టపరమైన విజ్ఞానం: కొత్త చట్టాల నిబంధనలను సూక్ష్మంగా విశ్లేషించి, న్యాయవాదులు పరిశోధకుల సహాయంతో, ఉన్నత న్యాయస్థానాల ద్వారా చట్టపరమైన పోరాటం సాగించాలి.

సామాజిక మాధ్యమ ప్రచారం: కొత్త చట్టాల ప్రతికూల ప్రభావాలను సామాన్య ప్రజలు, యువత అర్థం చేసుకోవడానికి సామాజిక మాధ్యమాలను ప్రభావవంతంగా ఉపయోగించాలి.

రాజకీయ సంప్రదింపులు: ఏకపక్ష ఆధారం లేకుండా, అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతో సంప్రదించి, ఎన్నికల సమయంలో ఓటరు శక్తిని ప్రదర్శించాలి.

సృజనాత్మక నిరసనలు: సాంప్రదాయ స్ట్రైకులు మాత్రమే కాకుండా, ఆన్లైన్ క్యాంపెయిన్లు, ఆర్ట్ ప్రదర్శనలు, పని నెమ్మదికరణ వంటి సృజనాత్మక చర్యల ద్వారా దృష్టి ఆకర్షించాలి.

స్థానిక స్థాయిలో పోరాటం: రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అమలు నియమాలను జాగ్రత్తగా పర్యవేక్షించి, కార్మిక హితాల రక్షణ కోసం రాష్ట్ర స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలి.

డేటా-పరిశోధనపై దృష్టి: కొత్త చట్టాల వల్ల కలిగే నష్టాన్ని నిరూపించడానికి డేటా మరియు వ్యక్తిగత కేస్ అధ్యయనాలను సేకరించాలి.

8యువతను చేర్చుకోవడం: భవిష్యత్తు కార్మికులైన యువతను వారి భాషలో, వారి మాధ్యమాల ద్వారా స్పందించేలా ఉద్యమంలో భాగస్వాములను చేయాలి.

చివరిగా, ఈ 'సరళీకరణ' కార్మిక రక్షణలను 'సరళీకరించకూడదు'. చరిత్రలో త్యాగాలతో సంపాదించిన హక్కులను కాపాడుకోవాలి. కార్మిక సంఘాలు తమ వ్యూహాలను ఆధునికీకరించుకోవాలి. విస్తృత ఐక్యత, ప్రభావవంతమైన సంభాషణ, చట్టపరమైన జ్ఞానం మరియు సృజనాత్మక చర్యల ద్వారా మాత్రమే ఈ సంక్షోభం నుండి విజయం సాధించగలరు. కార్మికుని గౌరవం మరియు భద్రత దేశ ఆర్థిక వ్యవస్థకు అంతిమ ఆధారం అని ప్రజలు మరియు ప్రభుత్వానికి గుర్తు చేయడం ఇప్పటి ప్రధాన లక్ష్యం. భవిష్యత్తు పోరాటం కేవలం వేతనం కోసం మాత్రమే కాదు, ఉద్యోగ భద్రత మరియు గౌరవం కోసం కూడా అవుతుంది.



(వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు)

రైతు బతుకులు బాగుపడేదెప్పుడు?



జనక మోహన రావు దుంగ
8247045230

భారతదేశ వ్యవసాయ విధానాల రూపకల్పనలో, రైతుల సాధికారతలో కీలక పాత్ర పోషించిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం 2001లో తొలిసారిగా 'కిసాన్ దివస్' నిర్వహించింది. గ్రామీణ భారత సవాళ్లపై లోతైన అవగాహన కలిగిన ఆయన, రైతుల జీవితాలను మెరుగుపరచడానికి, సుస్థిర వ్యవసాయ అభివృద్ధిని నిర్ధారించడానికి అనేక విధానాలను ప్రవేశ పెట్టారు. గ్రామీణ సమాజాల సాధికారత, స్వావలంబన కలిగిన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని ఆయన బలంగా విశ్వసించారు. భూసంస్కరణలు, గ్రామీణ రుణ ఉపశమనంలో చేసిన అలుపెరగని కృషికి గానూ చరణ్ సింగ్‌ను "ఛాంపియన్ ఆఫ్ ఇండియాన్ ఫార్మర్స్" అని పిలుస్తారు. నిజానికి రైతే దేశానికి వెన్నెముక. రైతు శ్రేయస్సే జాతి శ్రేయస్సు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. అందరి కడుపులు నింపే రైతు, తన కష్టాన్ని మాత్రమే నమ్ముకుని ఎండనక, వాననక పొలంలో శ్రమిస్తాడు. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ భూమి ఉన్న మన దేశంలో, ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే ప్రధాన ఆధారం. దేశంలోని మొత్తం భూభాగంలో దాదాపు 60 శాతం వ్యవసాయానికే వినియోగించబడుతోంది. దేశ జిడిపిలో సుమారు 18 శాతం వాటాను కలిగి ఉండటమే కాకుండా, 58 శాతానికి పైగా జనాభాకు ఇది జీవనోపాధిని అందిస్తోంది. కేవలం ఆహారాన్ని అందించడమే కాకుండా, పరిశ్రమలకు ముడిసరుకును సమకూర్చడంలో, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కూడా వ్యవసాయ రంగం, రైతు పాత్ర ఎంతో కీలకం. అయితే ఇంతటి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, ప్రస్తుతం వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక, సాంకేతిక పరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. సాగుభూమి చిన్న చిన్న కమతాలుగా మారిపోవడం, నాణ్యమైన విత్తనాల కొరత, నకిలీ పురుగుమందుల ప్రభావంతో దిగుబడి గణనీయంగా తగ్గుతోంది. మన దేశంలో 65 శాతం వ్యవసాయం ఇప్పటికీ వర్షాధారమే కావడం ఆందోళనకరం. ఋతుపవనాల అనిశ్చితి వల్ల అతివృష్టి లేదా అనావృష్టి సంభవించి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనికి తోడు పెరిగిన పెట్టుబడి ఖర్చులు, కూలీల కొరత, గిట్టుబాటు ధర లేకపోవడంతో సగానికి పైగా రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. సరైన గిట్టుబాటు ధర దక్కక, మధ్యవర్తుల దోపిడీకి గురవుతూ రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరం. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, రైతులు కలిసికట్టుగా అడుగులు వేయాలి. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, సేంద్రీయ ఎరువుల వాడకం, డ్రిప్ ఇరిగేషన్ వంటి నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలి. ప్రభుత్వాలు కూడా కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, రైతులకు సకాలంలో తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలి. మార్కెటింగ్ వ్యవస్థలో దళారుల బెడదను నివారించి, ఆన్‌లైన్ ఫ్లాట్ ఫారమ్‌ల ద్వారా రైతులే నేరుగా తమ పంటను విక్రయించుకునేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. పారదర్శకమైన ధరల విధానం, ముందస్తు వాతావరణ హెచ్చరికలు, డిజిటల్ వ్యవసాయంపై శిక్షణ అందించినప్పుడే అన్నదాత ఆత్మవిశ్వాసంతో సాగు చేయగలడు. అప్పుడే నిజమైన కిసాన్ దివస్ సార్థకమవుతుంది.



(డిసెంబర్ 23 కిసాన్ దినోత్సవం సందర్భంగా)
వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు


అన్నదాత, ఆత్మ బంధువు చరణ్ సింగ్



సుధాకర్ ఏవీ
9000674747

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు.. రైతన్న దేశానికి వెన్నెముక.. సాధారణంగా మన నేతల ప్రసంగాల్లో ఇలాంటి మాటలు వినిపించినా మాటలకు చేతలకు పొంతన ఉండదు. కానీ రైతు కుటుంబంలో పుట్టిన ఆయనకు అన్నదాత కష్టాలు తెలుసు. వారికోసం మాటల్లో కాదు చేతల్లో చూపించారు. ఆయనే చౌదరి చరణ్ సింగ్ రైతన్నల హక్కుల కోసం పోరాడి వారి ఆత్మబంధువుగా పేరు పొందిన దివంగత ప్రధానమంత్రి. ఎన్నెన్నో రైతు అనుకూల చట్టాలు తీసుకొచ్చిన చరణ్ సింగ్ రైతు బాంధవుడిగా గుర్తింపు పొందారు. కన్సాలిడేషన్ ఆఫ్ హెల్డింగ్స్ యాక్ట్ ఆఫ్ 1953, ఉత్తరప్రదేశ్ జమీందారీ, భూసంస్కరణ చట్టం 1952ని తీసుకొచ్చారు. చరణ్ సింగ్ 1902 డిసెంబర్ 23న ఉత్తరప్రదేశ్ లోని మీరట్ జిల్లా నూర్పూర్ గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు నేత్రా కౌర్, చౌదరీ మీర్ సింగ్ స్వగ్రామంలోనే ప్రాథమిక విద్య అభ్యసించారు. తర్వాత మీరట్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. 1923లో ఆగ్రా కాలేజీలో సైన్స్ లో గ్రాడ్యుయేషన్ చదివారు. ఆగ్రా యూనివర్సిటీ నుంచి ఎంఏ(హిస్టరీ) పూర్తిచేశారు. 1927లో లా పట్టా సాధించారు.ఘజియాబాద్ లో అడ్వకేట్ పేరు నమోదు చేసుకున్నారు.ఆర్య సమాజ్ వ్యవస్థాపకుడు దయానంద సరస్వతి బోధనలతో చరణ్ సింగ్ ప్రభావితులయ్యారు. మహాత్మా గాంధీ, వల్లభాయ్ పటేల్ వంటి నాయకుల నుంచి స్ఫూర్తిని పొందారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో అడుగుపెట్టారు. పలుమార్లు అరెస్టు కాబడి జైలు జీవితం అనుభవించారు. 1937లో తొలిసారిగా యునైటెడ్ ప్రావిన్సెస్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మీరట్ జిల్లాలోని చాప్రౌలీ నుంచి గెలిచారు. 1946, 1952, 1962, 1967 లోను విజయం సాధించారు. 1946లో యునైటెడ్ ప్రావిన్సెస్ ముఖ్యమంత్రి పండిట్ . గోవింద్ వల్లభ్ పంత్ ప్రభుత్వంలో పార్లమెంటరీ కార్యదర్శిగా చరణ్ సింగ్ పని చేశారు.

చరణ్‌సింగ్ 1960లో హోమ్, వ్యవసాయశాఖా మంత్రిగా, 196263లో వ్యవసాయ, అటవీ శాఖా మంత్రిగా పనిచేశాడు.1965లో వ్యవసాయ శాఖను విడిచి 1966లో స్థానిక స్వయంపరిపాలనా శాఖకు మంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. 1967లో చరణ్ సింగ్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి భారతీయ క్రాంతి దళ్ పార్టీని స్థాపించాడు. 1967లో రాజ్‌నారాయణ్, రామ్ మనోహర్ లోహియాల మద్దతుతో అతను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు. కాంగ్రెసు పార్టీ చీలిక తర్వాత, 1970 ఫిబ్రవరిలో కాంగ్రెసు మద్దతుతో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి రెండవసారి ముఖ్యమంత్రయ్యాడు. కానీ 1970 అక్టోబరు 2 న కేంద్రం ఈయన ప్రభుత్వాన్ని రద్దు



చేసి రాష్ట్రములో రాష్ట్రపతి పాలన విధించింది. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చరణ్ సింగ్ భూసంస్కరణలు చేపట్టాడు. 1960 లాండ్ హోల్డింగ్ చట్టాన్ని తీసుకుని వచ్చాడు. సింగ్ కు భార్య గాయత్రీదేవితో పాటు ఆరుగురు పిల్లలు. అతని కుమారుడు అజిత్ సింగ్ ప్రస్తుతం రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీకి అధ్యక్షునిగా ఉన్నాడు. అజిత్ సింగ్ కుమారుడు జయంత్ చౌదరి 2014 ఎన్నికలలో 15వ లోక్‌సభకు మధుర నియోజకవర్గం నుండి హేమామాలిని పై విజయం సాధించాడు. చరణ్ సింగ్ కు భార్య గాయత్రీదేవితో పాటు ఆరుగురు పిల్లలు. అతని కుమారుడు అజిత్ సింగ్ ప్రస్తుతం రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీకి అధ్యక్షునిగా ఉన్నాడు. అజిత్ సింగ్ కేంద్రమంత్రిగానూ, అనేక సార్లు పార్లమెంటు సభ్యునిగానూ తన సేవలనందించాడు. అజిత్ సింగ్ కుమారుడు జయంత్ చౌదరి కూడా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నాడు.భారత ఆర్థిక శాస్త్రం, దేశ వ్యవసాయ రంగం, భూసంస్కరణలు, పేదరిక నిర్మూలనపై పలు పుస్తకాలు రాశారు. రైతు దూత.. దేశ ఐదవ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌ను భారతరత్నతో భారత ప్రభుత్వం గౌరవించింది. 1987 మే 29న 84 ఏళ్ల వయసులో చరణ్ సింగ్ తుది శ్వాస విడిచారు.

(నేడు చౌదరి చరణ్ సింగ్ జయంతి, కిసాన్ దివస్)
(వ్యాసకర్త స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు)

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com
90102 23917

ADRESS
Editor,
Prathipaksham,
Telugu Daily
8-1-284/
OU/521/7/9,
OU Colony,
Shaikpet,
Hyderabad,
Telangana
500008



ప్రాంతీయం





గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

- బాకారం గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్
- ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గం.

ప్రతిపక్షం, మొయినాబాద్, డిసెంబర్ 22 : గ్రామాభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని బాకారం గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం బాకారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమం నిర్వహించారు. అధికారుల ఆధ్వర్యంలో సర్పంచ్ బాకారం సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాన్ని పాలకవర్గం, గ్రామస్తుల సహకారంతో అబివృద్ధి చేస్తానని తెలిపారు. ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమ్డాపూర్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

మొయినాబాద్ మండల పరిదిలోని అమ్డాపూర్ గ్రామ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ గా మద్యపాగ క్రిష్ణ, జితేందర్‌రెడ్డితో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద పోలీసులపై ఎస్పీకి ఫిర్యాదు

- అనుమానస్పద మృతిపై విచారణ జరపాలని భార్య విన్నపం



ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, డిసెంబర్ 22: తన భర్తను కొందరు వ్యక్తులు హత్య చేయగా, పోలీసులు ఈత రాక మృతి చెందాడని తప్పుడు ఎఫ్ ఐ ఆర్ ను నమోదు చేశారని బిచ్కుంద మండలం ఎల్లారం తాండకు చెందిన జాదవ్ కవితాబాయి సోమవారం ఎస్పీకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ప్రకారం ఈనెల 13న సాయంత్రం సుమారు 7:00 నుండి నా భర్త కనబడలేదని, ఎక్కడ వెతికినా కనపడలేదని, మరుసటి రోజు 14న మధ్యాహ్నం పుల్కల్ చేరువులో శవమై కనిపించాడని తెలిపారు. పోలీసు లు వచ్చి పంచనామా నిర్వహించారని, మృతుడి శరీరంపై గాయాలు ఉండడం మేము గమనించామని తెలిపారు. కొందరు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేస్తు పోలిసు వారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు మాత్రం చెరువు లో ఈత రాక మృతి చెందినట్లు తప్పుడు ఎఫ్ఐఆర్ నమెదు చేశారని, అలాగే ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వడం లేదని, అలాగే నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. బిచ్కుంద ఎస్సై, సిఐని కలిసినా ఈ కేసుని ముందుకు తీసువెళకూదదని బెదిరిస్తున్నారని తెలిపారు. పూర్తి స్థాయి న్యాయం చేయాలని ఆమె కోరారు.



సర్పంచ్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే

ప్రతిపక్షం, నిజామాబాద్, డిసెంబర్ 22: డిచ్పల్లి మండలంలోని ధర్మారం (బీ)గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గొట్టిపాటి వాసుబాబు, ఉప సర్పంచ్ సల్మాన్ 12 మంది వార్డు ల పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి హాజరై నూతన కార్యవర్గాన్ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని స్థానికంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 1079 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిందన్నారు. మహిళలు యువకులు విద్యావంతులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ రామకృష్ణ, నూతన పాలకవర్గం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కాశీంబౌళి సర్పంచ్ ప్రమాణ స్వీకారం

ప్రతిపక్షం, మొయినాబాద్, డిసెంబర్ 22 : మండల పరిధిలోని కాశీంబౌళి గ్రామ పంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచి పదవిని దక్కించుకున్న ఎం.రాజేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నవీన్ యాదవ్, వార్డు సభ్యులు అధికారికంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు.



ఏసీపీతో సహా సీఐ, ఎస్ఐ సస్పెన్షన్

ప్రతిపక్షం, హనుమకొండ, డిసెంబర్22: గతంలో వరంగల్ ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్ఐ విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదురావడంతో దీనిపై విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ డీజిపి ఉత్తర్వులు జారీ చేశారు.



కాకతీయలో ఎన్జీసీ ప్రదర్శన

ప్రతిపక్షం సిద్దిపేట, డిసెంబర్ 22: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో జాతీయ గ్రీన్ కార్ప్ ఆధ్వర్యంలో వ్యర్థాలను ఉపయోగకరంగా మార్చే ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాసరెడ్డి, మండల విద్యాధికారి రాజా ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు వ్యర్థాలతో తయారు చేసిన కాగిత సంచులు, నమూనాలు, అలంకార దీపాలు, సంగీత వాయిద్యాలు, నీటి శుద్ధి పరికరాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రశంసించి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రీన్ కార్ప్ సమన్వయకర్త రాజశేఖర్, ఉపాధ్యాయులు పవన్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ కవిత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.









కొలువు దీరిన కొత్త సర్పంచ్‌లు

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 22 : జిల్లాలో సోమవారం కొత్త సర్పంచ్ లు కొలువు దీరారు. ప్రత్యేక అధికారులు నూతన సర్పంచ్ లు, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. గుండారం లో అంకల గంగాధర్, శ్రీనగర్ లో ఉడుముల సమీరజ, మల్కాపూర్ (ఏ)లో నీరజా కార్తీక్, జలాల్ పూర్ లో నవనీత, తీర్మాన్ పల్లి లో మోహన్, పాల్దా లో ప్రభాకర్, మల్కాపూర్ (ఎం) లో జున్ను బాయి, మల్లారం లో అన్నం గోపి, రాంనగర్ లో స్వామి లు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు, ప్రజలకు కావలసిన కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ లు తెలిపారు.







పంచాయతీ పాలకవర్గాల ప్రమాణస్వీకారం

ప్రతిపక్షం, దౌల్తాబాద్, డిసెంబర్ 22: మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. సంబంధిత గ్రామపంచాయతీలలో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాలు మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఉపాధి వంటి మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రజల సహకారంతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తామని, పారదర్శక పాలన అందిస్తామని నూతన ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

విపత్తులపై మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతం

- పర్యవేక్షించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



ప్రతిపక్షం, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 22 : వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసుకునేందుకు వీలుగా సోమవారం నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా కొనసాగింది. జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో మూడు చోట్ల ఏకకాలంలో నిర్వహించిన కార్యక్రమాలు విపత్తుల నిర్వహణలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా నిరూపించాయి. విపత్తుల సమయాలలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను మరిపించేలా చేశాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, విపత్తుల సమయాలలో ఏవిధంగా వ్యవహరించాలన్నది కళ్ళకు కట్టినట్టు ఆచరణాత్మక రూపంలో చేసి చూపించారు. డ్రోన్ లు, వాటర్ బోట్ లు, అంబులెన్స్ లు, అగ్నిమాపక శకటాలు, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటిచెబుతూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందింపజేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ.ఆర్.ఎఫ్, ఎన్.సీ.సీ, ఆపదమిత్ర వాలంటీర్లు మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు. తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మిగులు జలాలు నిలిచి ఉండే మంజీరా తీర ప్రాంతమైన బోధన్ మండలం హంగర్గ శివారుతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖిల్లా రఘునాథ చెరువు వద్ద మూడు చోట్ల ఏకకాలంలో విపత్తుల నిర్వహణపై మాక్ ఎక్సర్ సైజ్ జరిపారు. హంగర్గ వద్ద జరిగిన కార్యక్రమాన్ని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ సందర్భంగా అన్ని వాస్తవ రూపంలో చర్యలు తీసుకోవడం మాక్ ఎక్సర్ సైజ్ ప్రాధాన్యతను చాటింది. నిజామాబాద్ నగరంలోని రఘునాథ చెరువు వద్ద వరద జలాలలో చిక్కుకుపోయిన వారిని, నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న వారిని కాపాడి, వారికి తక్షణ వైద్య సేవలు, సహాయక చర్యలు చేపట్టే కార్యక్రమాలు విపత్తుల సందర్భంగా నెలకొనే హడావుడిని తలపించాయి. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆంజనేయస్వామి ఇతర అధికారులు సహాయక చర్యలను పర్యవేక్షించారు. కాగా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని వరద జలాలు చుట్టుముట్టిన సమయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని పేషెంట్లను హుటాహుటిన పై అంతస్తులకు చేర్చి, వారి ప్రాణాలను ఎలా కాపాడాలి అనే దానిపై మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా ఆచరణాత్మక రీతిలో చేసి చూపించారు. మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆకునూరు పంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

ప్రతిపక్షం, చేర్యాల, డిసెంబర్ 22 : చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఎంపీడీఓ అణభేరి ప్రణయ్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్ అధ్యక్షత వహించగా గ్రామ ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకాలు చేశారు.అనంతరం కార్యాలయంలో తమ స్థానంలో కూర్చుని బాధ్యతల్లో చేరారు. సర్పంచ్ కొమ్ము రవి, ఉప సర్పంచ్ కడారి పల్లవి వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్, మొహ్మద్ హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాల నర్సమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్యలక్ష్మి, స్వర్గం సతీష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులమత బేధాలు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని కేసీఆర్ఎందుకు చూడలేకపోతున్నారో అర్థం కావడం లేదు. పెట్టుబడులు, ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్టుంది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన చాలా ఒప్పందాలు కార్యరూపం దాల్చలేదు. అభివృద్ధికి దోహదపడేలా కేసీఆర్ సలహాలివ్వాలి.

- మంత్రి శ్రీధర్ బాబు

ప్రాంతీయం



కేసీఆర్ హయాంలోనే గ్రామీణ వికాసం

- నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

ప్రతిపక్షం, తొగుట, డిసెంబర్ 22: తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ హయాంలోనే పల్లె సీమల్లో వికాసం ఏర్ప డిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భం గా మండలంలోని వెంకట్రావు పేట, గుడికందుల, పెద్ద మాసాన్ పల్లి ఘనపూర్, గోవర్ధనగిరి గ్రామాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామ సర్పంచ్ లు పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.. సర్పంచ్ గా ఏ పార్టీ నుంచి గెలిచినప్పటికీ ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.. గత రెండేళ్లు గా గ్రామ పంచాయతీ పాలక వర్గం లేక పోవడంతో గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నా యని, పారిశుధ్యం, వీధి లైట్లు, తాగునీటి సమస్యలపై సత్వరం ద్రుష్టి సారించాలని ఆయన కోరారు.. కేసీఆర్ హాయంలో కేటాయించిన విధంగా ప్రత్యేక నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించాలని ఆయన కోరారు.. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్ లు కె లక్ష్మి, బండారు కవిత స్వామి గౌడ్, రాజిరెడ్డి, పన్యాల ప్రవీణ్ రెడ్డి, ఎన్ సమీరాతో పాటు ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.









కొలువుదీరిన కొత్త సర్పంచులు

- వైభవంగా సర్పంచుల ప్రమాణస్వీకారం

ప్రతిపక్షం బ్యూరో సిద్దిపేట , డిసెంబర్ 22 : సిద్దిపేట అర్బన్ మండల వ్యాప్తంగా 12 గ్రామపంచాయతీలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మండల వ్యాప్తంగా కొత్త పాలకవర్గం కొలువుదీరింది.ఈ సం దర్భంగా గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు చేప ట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లతో చర్చించారు. ఏన్సాన్పల్లి గ్రామంలో నాగుల స్రవంతి ప్రశాంత్ బాధ్యతలను స్వీకరించగా, మందపల్లి గ్రామంలో పన్యాల అర్చన రెడ్డి, మిట్టపల్లి గ్రామంలో చింతల శ్రీనివాస్, పొన్నాల గ్రామంలో అమ్ముల వెంకటయ్య, తడకపల్లి గ్రామంలో తోడంగెల వెంకటేష్, కిష్టసాగర్ లో మౌనిక నరేందర్ రెడ్డి, నాంచారు పల్లి గ్రామంలో నరసింహారెడ్డి, బక్రీ చెప్యాల గ్రామంలో జక్కుల శ్రీలత శ్రీనివాస్, వెల్కటూర్ గ్రామంలో లక్ష్మి, బూరుగుపల్లి గ్రామంలో సడిమెల పద్మ బాలయ్య లు, మందపల్లి సర్పంచ్ పన్యాల అర్చనా శ్రీని వాస్ రెడ్డి, రూరల్ మండలం బుస్సాపూర్ సర్పంచ్ గా రామసాగరం ఐలారెడ్డి, మీరు దొడ్డి మండలం మల్లు పల్లి గ్రామ సర్పంచ్ గా కుమ్మరి కనకరాజు, చిన్నకోడూర్ మండలం కస్తూరి పల్లి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి స్వామి లు, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎన్నికైన నూతన పాలకవర్గాన్ని పలువురు సన్మానించారు.









ప్రమాణ స్వీకారం రోజు హామీని నెరవేర్చిన యువ సర్పంచ్

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 22: ఎన్నికల ముందు ఎన్నో హామీలు ప్రజలకు ఇవ్వడం జరుగుతుం ది హామీలను ఐదు సంవత్సరాల లోపు పూర్తి చేయాలని అనుకుంటారు కొంతమంది నాయకులు అయితే హామీలే కదా ఎవరు అడుగుతారు అని అనుకుంటారు కానీ ప్రమాణస్వీకారం చేసిన రోజే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చు ప్రజల అభినందనలు అందుకున్న యువ సర్పంచ్ వివరాలకెళితే మెదక్ మండలం మక్త భూపతి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచిగా ఎన్నికైన కొమ్ము పవన్ ప్రమాణ స్వీకారం చేసిన రోజే గ్రామస్తుల కు డిమాండ్ మేరకు వారికి ఇచ్చిన హామీ గ్రామంలో కోతులు లేకుండా చేయడం దీంతో కొమ్ము పవన్ ప్రమాణ స్వీకారం చేసిన రోజే కోతులను పట్టి ఇవ్వడం గ్రామస్తు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో గ్రామంలో గ్రామ అభివృద్ధికి తోడ్ప డుతానని దీనికి గ్రామస్తులు. గ్రామ కుల పెద్దలు. అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరచడమే ధ్యేయంగా పంపిస్తానని ఉప సర్పంచ్ పవన్ తెలిపారు.



సీఎం ఎమ్మెల్యే ఫోటోలతో ప్రమాణస్వీకారానికి!

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 22 : నూతనగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. కానీ మెదక్ మండలం రాయన్ పల్లి గ్రామంలో సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవానికి గ్రామ సర్పంచ్ ఈగ స్రవంతి రాజు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వినూత్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఫోటోలు తీసుకొని కార్యాలయం చేరుకున్నా రు. ప్రమాణస్వీ మనందరం గ్రామపంచాయతీ కార్యాలయంలో వారి ఫోటోలను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఈగ స్రవంతి రాజు తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్. లక్ష్మమ్మ వార్డ్ మెంబర్లు కంబాల యేసు. చిన్నబోయిన దుర్గమ్మ.చిన్నబోయిన లక్ష్మమ్మ.బక్కతట్ల భానుచందర్ పడిగ పుష్పమ్మ కంబాల స్వప్న. నిరుడు చిన్న నర్సింలు గా ప్రమాణస్వీకారం చేశారు.

గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

- బూరుగుపల్లి సర్పంచ్ చిన్నసాయిలు

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 22:మెదక్ జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికలలో అత్యధికంగా మెజా ర్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాడని గ్రామ అభివృద్ధి దిశ గా పనిచేస్తానని హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా పొట్టేళ్ల చిన్న సాయిలు అన్నారు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులతో కలిసి సమావేశంలో పాల్గొని వారికి సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టేళ్ల చిన్న సాయిలు మాట్లాడుతూ గ్రామంలో అధిక మె జార్టీతో గెలిపించినందుకు, గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా



ప్రతి ఒక్కరం పనిచేయాలని అన్నారు. జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామానికి జిల్లాలోని బెస్ట్ విలేజ్ అవార్డు సంపాదించే వరకు నిద్రపోకూడదని వార్డు సభ్యు లకు సూచించారు ప్రజల నమ్మకాన్ని మరింత విశ్వాసం పెంచల అందరం కలిసి పని చేయాలని కోరారు.



ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

- ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి


ప్రతిపక్షం, గజ్వేల్, డిసెంబర్ 22: మండల పరిధిలోని బయ్యారం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి పాల్గొని నూతన గ్రామ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సమ స్యలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం గ్రామ సర్పంచ్ మైస కళ్యాణి ప్రశాంత్, ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ప్రశాంత్ , ప్రవీణ్, స్వామి, సురేందర్ శారదా, ప్రియాంక గణేష్, భవాని, ఆరోగ్యమ్మ, మరియు పిసిసిఎస్ డైరెక్టర్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి పెంటయ్య, పాపిరె డ్డి, దయానంద రెడ్డి, అనిల్ రెడ్డి, బాపురెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహారె,డ్డి స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, ఆత్మ కమిటీ డైరె క్టర సయ్యద్ బాబా, సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



విద్యార్థులు గణితాన్ని పెంపొందించుకోవాలి

- మండల విద్యాధికారి మధుమోహన్.

ప్రతిపక్షం, మెదక్ టౌన్, డిసెంబర్ 22: విద్యార్థులు ప్రా థమిక స్థాయి నుండే గణితాన్ని పెంపొందించుకోవడం అలవాటు చేసుకోవాలని మండల విద్యాధికారి మధు మోహన్ అన్నారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని కూచన్ పల్లి పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సమును నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థు లచే గణితముకు సంబంధించిన సుమారుగా 50 ప్రద ర్శనలను ప్రదర్శించారు. ఈ గణిత ప్రదర్శనను స్థానిక మండల విద్యాధికారి మధుమోహన్ ప్రారంభించారు. జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ..వి ద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి గణితం పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని, మరియు గణిత శాస్త్రవేత్త శ్రీ మానుజన్ విద్యార్థి దశనుండే ఆలోచించే తత్వాన్ని కలిగి ఉండేవారని, భారతదేశానికి గణితంలో మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేశారని అన్నారు.కష్టపడి భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. అనంతరం గణిత శాస్త్రంపై క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, గణిత విభాగం ఉపా ధ్యాయులు పంతంగి శ్రీనివాస్, కొండల్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక పాత్ర

ప్రతిపక్షం, గజ్వేల్, డిసెంబర్ 22: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లు కీలక పాత్ర అని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు అన్నారు. సోమవారం నాడు మండలం లోని పిడిచెడు గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు అశోక్ రెడ్డినీ సన్మానించి మాట్లాడు తూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మరియు గజ్వేల్ కోర్ట్ ఏజిపిగా అనుభవం ఉన్న నాయకుడు అశోక్ రెడ్డినీ సర్పంచ్ గా ఎన్నుకోవడం అభినందనీయం అంటూ ఈ నిర్ణయం గ్రామ సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటోజీ నరసింహ్మా చారి, పవన్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా సర్పంచుల ప్రమాణస్వీకారం

ప్రతిపక్షం,చేగుంట,డిసెంబర్ 22: చేగుంట నార్సింగి మా సాయిపేట మనోహరాబాద్ తదితర మండలాల్లో సర్పం చులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చేగుంట మండలంలో ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ముందుగా మం డలంలోని రాంపూర్ సర్పంచ్ కాశబోయిన నాగమణి సుదర్శన్ ఉపసర్పంచ్ కాశ బోయిన సిద్ధిరాములు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బి,కొండా పూర్ సర్పంచ్ రంగయ్య గారి రాజిరెడ్డి అట్టహాసంగా సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. చేగుంట సర్పంచ్ సంద్రుగ స్రవంతి సతీష్ ఒకటిన్నర గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. మాసాయిపేట మండల



కేంద్రంలో సర్పంచ్ కృష్ణారెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. మనోహరాబాద్ సర్పంచ్ గా అనూష భాస్కర్ యాదవ్ కల్లాకల్ సర్పంచ్ గా నవీన నాగరాజుగౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే వివిధ మండలాల్లో సర్పంచు లు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.



తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేందుకు కృషి చేస్తున్నాం. విజయవాడలో జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ పేరిట సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం నిర్వహించనున్నా. ఏపీ వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా కళాకారులకు ఈ ఉత్సవం గొప్ప వేదికగా నిలుస్తుంది. ఉగాదికి నంది అవార్డులు ఇస్తాం. నాటకోత్సవాలు నిర్వహిస్తాం.

-ఏపీ మంత్రి కందుల దుర్గేశ్.



సాంఘిక శాస్త్ర ప్రయోగశాల ఏర్పాటు అభినందనీయం

- జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి

ప్రతిపక్షం ప్రతినిధి, సిద్దిపేట డిసెంబర్ 22: సాంఘిక శా స్త్రానికి ప్రయోగశాలను ఏర్పాటు చేయడం అభినందనీ యమని, జిల్లాలో సాంఘిక శాస్త్ర ల్యాబ్ ను చూడటం ఇదే ప్రథమమని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస రెడ్డి అన్నారు., దీనిని స్ఫూర్తిగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇటువంటి ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. సిద్దిపేట అర్బన్ మం డలంలోని బక్రిచెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ప్రయోగశాలను సోమవారం ప్రారంభిం చారు. బక్రి చెప్యాల ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మామిడి పూర్ణ చందర్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డితో పాటు, గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్, సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు మామిండ్ల లక్ష్మారెడ్డి, సాంఘిక శాస్త్ర రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోడూరు సుధాకర్, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రయోగశాల చాలా ఆకర్షణీయంగా అన్ని అంశాలతో విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని ప్రశంసించారు. సాంఘిక శా స్త్రానికి ప్రయోగశాలను అద్భుతంగా ఏర్పాటు చేశారని ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పూర్ణ చందర్ రావులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్

- పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 22: జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఏ) జారీ చేసిన ఆదేశాల మేరక మెదక్ జిల్లాలో రెండు ప్రాంతాల్లో ఒకే సారి వర్షాలు, వరదలు లాంటి విపత్తులు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం ఎలా స్పందించాలి, సహాయక చర్యలు ఎలా సమన్వయంతో నిర్వహించాలి అనే అంశాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను సోమవారం మెదక్ జి ల్లాలోని కీలక ప్రాంతాలలో ఏకకాలంలో నిర్వహించారు. నిరంతర భారీ వర్షాల కారణంగా వరదలు, చెరువులు నిండిపోవడం, రహదారులు దెబ్బతినడం, ప్రజలతో పాటు పశువులు నీటిలో చిక్కుకుపోవడం, ఆసుపత్రులు, కాలనీలు నీటమునగడం వంటి విపత్తు పరిస్థితులను ఊహించి ఈ అభ్యాసం చేపట్టబడింది. ముఖ్యంగా మెదక్ టౌన్ పరిధిలోని హవేలి ఘనపూర్ మండలం ధూప్ సింగ్ తండా, బూరుగుపల్లి తదితర ప్రాంతాలలో వరద పరిస్థి తులను సృష్టించి, వాటికి సంబంధించిన సహాయక చర్య లను ప్రత్యక్షంగా అమలు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డ్రిల్ సాధారణ పరిశీలకులు, కరీంనగర్ డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వేణు సహాయక చర్యల మాక్ డ్రిల్ పర్యవే క్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత,



శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సి బ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రజల ప్రాణ నష్టం జరగొద్దని అన్నారు. విపత్తుల సమయంలో అత్యవ సరమైతేనే బయటికి రావాలన్నారు. విపత్తు సమయంలో అధికారులు చేరుకునే లోపే గ్రామస్తులు సాధ్యమైనంతవర కు స్వయంగా సహాయకార్యక్రమలు చేపట్టుకోవాలన్నారు. వరద నష్టం జరిగి నష్టపోయిన వారిని ప్రభుత్వం ద్వారా అన్ని రకాల ఆదుకుంటామని తెలియజేశారు. విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ పరిశీలకులు కరీంనగర్ డి ఎఫ్ ఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్య ఉద్దేశం విపత్తుల వల్ల ఒక్క ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకే ఈలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.అంతకు ముందు విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు, షెల్టర్, నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కేంద్రములను పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ శివ దయాల్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ అహ్మద్, హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, ఇతర శాఖల జిల్లా అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వీక్షణం

సోనియా, రాహుల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 22: కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఆ నోటీసులలో వారిని కోరింది. ఈ కేసుకు సంబంధించి గతంలో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ ట్రయల్ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఆ ఛార్జ్‌షీట్ ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. దాంతో ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో హైకోర్టు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీతోపాటు ఈ కేసులోని ఇతరులకు నోటీసులు జారీచేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రధాన వాటాదారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందిందని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నది.



సర్... తప్పుల తడక


- కేంద్ర ఎన్నికల సంఘంపై మండిపడిన దీదీ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, కోల్‌కతా, డిసెంబర్ 22: తమ రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) తప్పుల తడకగా ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివర్ణించారు. కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీ చెప్పినట్లు ఆడుతోందని ఆమె ఆరోపించారు. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో టీఎంసీ బూత్ స్థాయి ఏజెంట్లతో సోమవారం జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ ఓటరు నమోదు ప్రక్రియలో ఘోర తప్పిదాలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారమివ్వకుండా పరిశీలకులను ఎన్నికల సంఘం నియమిస్తోందని.. ఇది పారదర్శకత, ఫెడరల్ హక్కులపై ప్రశ్నలు లేవనెత్తుతోందని ఆమె తెలిపారు. సర్ విచారణల కోసం మైక్రో అబ్జర్వర్లుగా కేంద్ర ప్రభుత్వ అధికారులను ఎన్నికల సంఘం నియమించడాన్ని ఆమె తప్పుపట్టారు. ఎన్నికల కమిషన్ నుంచి మరింత ఎక్కువ జవాబుదారీతనం ఉండాలని ఆమె డిమాండ్ చేశారు.

మైనారిటీల ఓట్లు తొలగిస్తున్నారు: ఉదయనిధి

మైనారిటీలు, బలహీన వర్గాల ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడానికి ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ని కేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటోందని తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ సోమవారం ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఓటర్లను జాబితా నుంచి ఈ ప్రక్రియ ద్వారా తొలగించారని ఆయన తెలిపారు.

ఐరన్, క్యాల్షియం మాత్రలను కలిపి ఎందుకు తీసుకోకూడదు?



ఐరన్ మాత్రలు శరీరంలో ఐరన్ లోపాన్ని తీర్చడంలో సహాయపడతాయి. కాల్షియం మాత్రలు ఎముకల పటిష్టతలకు సహాయపడతాయి. అయితే, ఈ రెండు మాత్రలు కలిపి తీసుకోవద్దంటున్నారు వైద్యులు. కాల్షియం, ఐరన్ మహిళల ఆరోగ్యానికి ముఖ్యమైన రెండు పోషకాలు. అవి లోపిస్తే వారు అనేక సమస్యలను ఎదుర్కొంటారు. కాల్షియం ఎముకలు, దంతాలు, గుండెను బలపరుస్తుంది, ఐరన్ రక్తహీనతను నివారిస్తుంది. వ్యాధులను దూరంగా ఉంచుతుంది. ఈ రెండు తక్కువగా ఉన్నప్పుడు, సప్లిమెంట్లు అంటే మందులు అవసరం. అటువంటి పరిస్థితిలో కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. మహిళలు ఐరన్, కాల్షియం మందులను ఎప్పుడూ కలిపి తీసుకోకూడదు. ఎందుకో తెలుసుకుందాం

కాల్షియం ప్రభావం

కాల్షియం ఎముకలు మరియు దంతాలను బలపరుస్తుంది. రక్తనాళాల చుట్టూ ఉన్న కండరాలను సడలించడం ద్వారా గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. రక్తం గడ్డకట్టడానికి ఇది అవసరం. కండరాల పనితీరులో సహాయపడుతుంది. కణాలు, కణజాలాల మధ్య సంతులనం ఉండేలా చేస్తుంది. గర్భధారణ సమయంలో ఆకస్మిక బీపీ పెరుగుదలను నివారిస్తుంది. కాల్షియం లోపంతో కండరాల సంకోచాలు, తిమ్మిరి ఏర్పడుతాయి. డిప్రెషన్, మనసంతా గందరగోళంగా ఉంటుంది. గోర్లు బలహీనమవుతాయి. పీడకలలు పెరుగుతాయి. 6. ఎముకల పగుళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మూర్ఛ సంభవించవచ్చు.

శరీరంలో ఐరన్ ఏం చేస్తుంది?

ఎర్ర రక్త కణాలలో హిమోగ్లోబిన్ ను పెంపొందిస్తుంది. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేస్తుంది. న్యూరో ట్రాన్స్‌మీటర్ల పని తీరును మెరుగుపరుస్తుంది. జీవక్రియను పెంచుతుంది. సెల్యులార్ ప్రతి చర్యను మెరుగుపరుస్తుంది. ఐరన్ లోపం మహిళలు రక్తహీనతను ఎదుర్కొంటారు. మైకం కమ్మినట్టుగా ఉంటుంది. కండరాలు బలహీనంగా ఉంటాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. తక్కువ రక్తపోటు, నెమ్మదిగా గుండె కొట్టుకోవడం లాంటి సమస్యలు ఉంటాయి.

ఇది గుర్తుంచుకోండి

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, మహిళల శరీరంలో హిమోగ్లోబిన్ లోపాన్ని భర్తీ చేయడానికి వైద్యులు ఐరన్, కాల్షియం మందులు ఇస్తుంటారు, అయితే ఇవి కొంతమంది మహిళలలో హిమోగ్లోబిన్‌ను పెంచవు. ఎందుకంటే, ఈ రెండు మందులు కలిపి తీసుకోవడం వల్ల వాటి ప్రభావం తగ్గుతుంది. మలబద్ధకం, అతిసారం, గ్యాస్,కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు వస్తాయి. ఖాళీ కడుపుతో కూడా ఈ మందులను తీసుకోవద్దు

ఎప్పుడు తీసుకోవాలి?

మీరు ఐరన్ సప్లిమెంట్లను తీసుకుంటే, దానికి 3 నుంచి 4 గంటల ముందు లేదా తర్వాత కాల్షియం తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. రెండు మాత్రల మధ్య ఎక్కువ గ్యాప్ ఉండాలి. ఏదైనా తిన్న తర్వాతే ఈ మందులు వాడాలి.

గమనిక: ఇది పాఠకుల సమాచారం, అవగాహన కొరకు మాత్రమే. ఏదైనా సూచనలను అమలు చేయడానికి ముందు తప్పనిసరిగా వైద్యులను, సంబంధిత నిపుణులను సంప్రదించాలి.



అపరేషన్ సిందూర్ నుండి దేవుడే కాపాడాడు

- పాక్‌సర్వసైన్యాధ్యక్షుడు మునీర్

ఇస్లామాబాద్, డిసెంబర్ 22: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌ను దేవుడే కాపాడాడని పాక్ త్రివిధ దళాల అధిపతి అసీం మునీర్ వ్యాఖ్యానించారు. ఈనెల మొదట్లో ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఉలేమాల జాతీయ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సదస్సులో ఖురాన్ శ్లోకాలను మునీర్ పఠించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారతదేశం ఈ ఏడాది మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పాకిస్థాన్, పీవోకేలలో 9 ఉగ్రవాద స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. ఆ సందర్భంగా నాలుగు రోజుల పాటు ఇరుదేశాల మధ్య దాడులు కొనసాగాయి. అనంతరం దాడులు ఆపేయాలని ఇరుదేశాలు ఒక అవగాహనకు రావడంతో మే 10న దాడులు ఆగిపోయాయి. ఆ సందర్భాన్ని మునీర్ ప్రస్తావిస్తూ పాక్ సాయుధ దళాలకు దేవుడు సాయం చేశాడన్నారు. 'మేం అదే అనుకుంటున్నాం' అని చెప్పారు. అలాగే, ప్రపంచంలో 57 ఇస్లామిక్ దేశాలు ఉండగా, వాటిలో హరమైన్ షరీఫైన్ (మక్కా, మదీనా)కు సంరక్షకులు ఉండే గౌరవాన్ని దేవుడు పాకిస్థాన్‌కు కల్పించాడని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోందంటూ అఫ్ఘానిస్థాన్‌పై మండిపడ్డారు. పాకిస్థాన్ పిల్లల రక్తాన్ని అఫ్ఘానిస్థాన్ కళ్లజూస్తోందన్నారు. పాకిస్థాన్‌లో ఉగ్రదాడులకు పాల్పడుతున్న తెహ్రీక్ఇతాలిబన్ పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలో 70 శాతం మంది అఫ్ఘాన్ పౌరులే ఉన్నారని ఆరోపించారు. టీటీపీ తరఫున ఉంటారో, లేక పాకిస్థాన్ తరఫున ఉంటారో అఫ్ఘాన్ ప్రభుత్వం తేల్చుకోవాలన్నారు. ఇస్లామిక్ దేశంలో ప్రభుత్వం తప్ప ఇతరులెవ్వరూ జిహాద్ కోసం ఫత్వా జారీ చేయలేరని పేర్కొన్నారు.



ఖరీదైన కండీషనర్లు వాడుతున్నారా? ఇలా చేసి చూడండి!!

మీ జుట్టు పొడిబారకుండా ఉండడానికి, జుట్టు చిట్లకుండా ఉండడానికి కెమికల్ బేస్డ్ కండిషనర్ ఉపయోగిస్తున్నారా? అయితే, ఈ సమస్యకు వీడ్కోలు చెప్పడానికి మీరు కండిషనర్‌కు బదులుగా కొన్ని సహజ వస్తువుల సహాయం తీసుకోవాలి. కొందరికి జుట్టును దువ్వుతున్నప్పుడు విపరీతంగా చిక్కుకుపోయి విరిగిపోతూ ఉంటుంది. చాలా మంది జుట్టును సిల్కీగా మార్చుకోవడానికి షాంపూ తర్వాత కండిషనర్‌ను వాడుతుంటారు. షాంపూలో కొన్ని సహజ వస్తువులను కూడా చేర్చితే, కొన్ని మంచి ఫలితాలు వస్తాయి. పొడి జుట్టును వదిలించుకోవడానికి, మీ షాంపూలో పెద్ద చెంచా అలోవెరా జెల్‌ను కలపవచ్చు. అలోవెరా జెల్‌లో మంచి మొత్తంలో విటమిన్ ఎ, విటమిన్ సి లభిస్తాయి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని చాలా వరకు మెరుగుపరుస్తుంది. షాంపూలో కలబంద జెల్‌ను మిక్స్ చేసి అప్లై చేసి, ఆపై మీ జుట్టును కడుక్కోండి. సానుకూల ప్రభావం కనిపిస్తుంది. షాంపూలో కేవలం రెండు నుండి మూడు చుక్కల ముఖ్య నూనెను కూడా కలపవచ్చు. ఎసెన్షియల్ ఆయిల్ కూడా మీ జుట్టు నుండి చిట్లడం తొలగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమంతో చివర్లు చీలిపోయే సమస్యను కూడా చాలా వరకు తగ్గించుకోవచ్చు.

తేనె జోడించవచ్చు

తేనెలో ఉండే అన్ని మూలకాలు మీ ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మీ చర్మానికి, మీ జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. షాంపూలో ఒక చిన్న చెంచా తేనె మిక్స్ చేసి, ఈ మిశ్రమాన్ని మీ తలపై అప్లై చేయండి. ఈ విధంగా, మీ జుట్టు సంరక్షణ దినచర్యలో తేనెను చేర్చడం ద్వారా, మీ జుట్టులో తేమ ఉండి, జుట్టు పొడిబారకుండా పోతుంది. మొత్తంమీద, మెరిసే, మృదువైన జుట్టును పొందడానికి, మీరు షాంపూలో కలపడం ద్వారా వీటిలో దేనినైనా ఉపయోగించవచ్చు. కేవలం ఒక నెలలోనే మీ జుట్టు పొడిబారడం మాయమవుతుంది.



స్టార్టప్ వీసాలు నిలిపివేసిన కెనడా

తన దేశానికి వలసవచ్చిన పారిశ్రామికవేత్తలకు కొత్త వీసా కార్యక్రమాన్ని తయారు చేసేందుకు వీలుగా కెనడా తన బిజినెస్ ఇమిగ్రేషన్ వ్యవస్థలో కొంత భాగాన్ని నిలిపివేస్తోంది. స్టార్టప్ వీసా దరఖాస్తులకు అందుబాటులో ఉన్న ఆప్షనల్ వర్క్ పర్మిట్ దరఖాస్తుల స్వీకరణను నిలిపివేస్తున్నట్లు ఇమిగ్రేషన్, రిఫ్యూజీ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా (సీఆర్‌సీసీ) డిసెంబర్ 19న ప్రకటించింది. కెనడాలో ఇప్పటికే ఉండి ప్రస్తుత తమ స్టార్టప్ వీసా పర్మిట్‌ని పొడిగించుకునేందుకు చేస్తున్న దరఖాస్తులకు మాత్రమే మినహాయింపు ఇస్తున్నట్లు ఐఆర్‌సీసీ తెలిపింది. డిసెంబర్ 11వ తేదీ అర్ధరాత్రి నుంచి కొత్త స్టార్టప్ వీసా దరఖాస్తుల స్వీకరణను నిలిపేసినట్లు ఐఆర్‌సీసీ వెల్లడించింది. అయితే ఇందులో కొంత మినహాయింపు ఉందని, 2025లో ఏదైనా సంస్థ నుంచి హామీ పొంది ఇంకా దరఖాస్తు చేయని వారు మాత్రం 2026 జూన్ 30 లోగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. తమ స్టార్టప్ వీసా ప్రోగ్రామ్‌ని పునఃసమీక్షిస్తున్నట్లు ఐఆర్‌సీసీ గత నెల తెలిపింది. కాగా, స్టార్టప్ వీసా ప్రోగ్రామ్‌కు 2025లో ప్రాసెసింగ్ సమయం ఎక్కువగా ఉంది. పర్మనెంట్ రెసిడెంట్స్‌గా మారేందుకు కొందరు పారిశ్రామికవేత్తలకు పదేండ్లకు పైగా సమయం పడుతున్నట్లు ఓ పరిశోధనలో వెల్లడైంది. ఏండ్ల తరబడి ఎదురుచూపులతో విసిగిపోయిన పలువురు స్టార్టప్ ఫౌండర్లు కెనడాను వీడుతున్నారు. వీరిలో ఈటాన్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ మాలిక్ పాండ్య ఒకరు. కెనడాను విడిచిపెట్టాలని ఎంతో వేదనతో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. కాని పర్మనెంట్ రెసిడెన్సీ వచ్చే అవకాశం లేకపోవడంతో ఇక భారత్ లేదా యూఏఈకి వెళ్లి అక్కడే తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందివ్వాలని నిర్ణయించుకున్నానని ఆయన చెప్పారు. ఇది పాండ్య ఒక్కరి వేదనే కాదు. ఇలాంటి వారు వందల్లో ఉన్నారు. కంపెనీలు నిర్మించి, పెట్టుబడులు సృష్టించి తమ కుటుంబాలకు కెనడాలో శాశ్వత నివాసాన్ని సంపాదించాలని కలలు కన్న ఎందరో స్టార్టప్ ఫౌండర్లు తట్ట బుట్టా సర్దుకుని కెనడాకు గుడ్‌బై చెప్పాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.







గిల్‌ను తప్పించడం ఆశ్చర్యమనిపించలేదు: అశ్విన్

టీ20 ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టు గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'శుభ్‌మన్ గిల్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి చాలా మద్దతు లభించింది. అతను నేరుగా వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. సెలెక్టర్లు కూడా అతనిపై చాలా నమ్మకం ఉంచారు. కానీ అతను నిరూపించుకోలేకపోయాడు. దాంతో మేనేజ్‌మెంట్ కూడా తమ నిర్ణయాన్ని మార్చుకుంది. టీ20 ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన భారత జట్టు బలంగా ఉంది. ఎందుకంటే పవర్‌ప్లేలో భారత్ వినూత్న శైలిలో ఆడుతుంది. గత ప్రపంచకప్‌లోనే రోహిత్ దూకుడును పరిచయం చేశాడు. అదే శైలిని కొనసాగించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావించింది. దాంతోనే సంజూ శాంసన్, అభిషేక్ శర్మలకు అవకాశం దక్కింది. వారు అద్భుతంగా ఆడుతున్నారు. వాస్తవానికి ఓపెనింగ్ స్లాట్‌కు శుభ్‌మన్ గిల్ సరికాదు. ఇది టీమ్ కాంబినేషన్‌ను దెబ్బతీస్తోంది. శుభ్‌మన్ గిల్ తప్పించడం నాకు ఆశ్చర్యం కలిగించలేదు. అతను దూకుడుగా ఆడలేకపోయాడు. దురదృష్టవశాత్తు శుభ్‌మన్ గిల్ గాయపడ్డాడు. సంజూకు అవకాశం దక్కింది. అతను నిరూపించుకున్నాడు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ ఏడాది ఓపెనర్‌గా గిల్ 147.77 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేస్తే.. సంజూ శాంసన్ కూడా 147.31 స్ట్రైక్‌రేట్‌తో రాణించాడు. ఇద్దరి స్ట్రైక్‌రేట్ విషయంలో పెద్ద తేడా లేదు. కానీ గిల్ భారీ స్కోర్లు చేయలేకపోయాడు. ఓపెనర్‌గా గిల్ 36 మ్యాచ్‌ల్లో 3 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ మాత్రమే సాధించగా.. శాంసన్ అందులో సగం మ్యాచ్‌ల్లోనే 3 శతకాలు, ఒక హాఫ్ సెంచరీ నమోదు చేశాడు.

మహిళా క్రికెటర్లకు గుడ్ న్యూస్

- ఒక్కో మ్యాచ్‌కు రూ. 50 వేలు ఇవ్వనున్న బీసీసీఐ

దేశంలో మహిళా క్రికెట్‌కు మహర్దశ రాబోతున్నది. స్వదేశం వేదికగా ఇటీవల ప్రతిష్ఠాత్మక వన్డే ప్రపంచకప్ టోర్నీలో భారత్ టైటిల్ విజేతగా నిలిచిన నేపథ్యంలో మహిళా క్రికెట్‌కు పెద్దపీట వేసేందుకు బీసీసీఐ సిద్ధమైంది. మహిళల దేశవాళీ టోర్నీలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తూ బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్తగా ఆమోదం పొందిన వాటిలో ఇప్పటి నుంచి దేశవాళీ టోర్నీల్లో ఆడే సీనియర్ మహిళా క్రికెటర్లు రోజుకు రూ.50వేలు పొందనున్నారు. గతంలో ఉన్న(రూ.20వేలు) దానికంటే ఇది రెండింతలు ఎక్కువ కావడం విశేషం. తుది జట్టులో ఉండే ప్లేయర్లకు 50వేలు దక్కనుండగా, రిజర్వ్ ప్లేయర్లకు అందులో సగం రూ.25వేలు లభించనున్నాయి. ఇక జాతీయ టీ20 టోర్నీలో ఫైనల్ లెవన్ ప్లేయర్లకు మ్యాచ్ ఫీజు కింద రూ.25వేలు, రిజర్వ్ ప్లేయర్లకు 12, 500లు పొందనున్నారు. దీని ద్వారా దేశవాళీ టోర్నీ సీజన్ మొత్తంగా అన్ని ఫార్మాట్లు ఆడితే ఒక్కో ప్లేయర్ రూ.12 లక్షల నుంచి 14 లక్షల వరకు ఆదాయం లభించే అవకాశముంది. మరోవైపు అండర్19, అండర్23 టోర్నీల్లో ఆడే మహిళా ప్లేయర్లు రోజుకు రూ.25వేలు, రిజర్వ్ ప్లేయర్లకు రూ.12,500వేలు లభించనున్నాయి. కొత్త స్కీమ్‌లో మ్యాచ్ అంపైర్లు, రిఫరీలు ఒక్క రోజుకు రూ.40వేలు పొందనున్నారు. అయితే టోర్నీలో కీలక మ్యాచ్‌లకు ఇది రూ.50వేల నుంచి రూ.60వేల వరకు ఉండనుంది. దీని ద్వారా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్‌కు దాదాపు రూ. 1.60లక్షలు దక్కే అవకాశముండగా, నాకౌట్‌లకు ఇది రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు ఉంటుంది.



క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన క్రిష్ణప్ప గౌతమ్

- ఐపీఎల్ స్టార్ సంచలన నిర్ణయం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ స్టార్ క్రిష్ణప్ప గౌతమ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఆల్‌రౌండర్‌గా అభిమానుల మనసులు గెలిచిన అతడు హఠాత్తుగా క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. దేశవాళీ క్రికెట్, ఐపీఎల్ సహా అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలుగుతున్నట్టు సోమవారం గౌతమ్ వెల్లడించాడు. దాంతో.. అతడి 14 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ఎండ్‌కార్డ్ పడింది. టీమిండియా ఆటగాడిగా ఒకేఒక టీ20 మ్యాచ్ ఆడిన గౌతమ్‌కు మరో అవకాశం రాలేదు. ఐపీఎల్‌లోనూ ఎవరూ కొనకపోవడంతో క్రికెట్‌కు అల్విదా చెప్పేశాడీ స్పిన్నర్. కర్నాటక తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు క్రిష్ణప్ప గౌతమ్. 2012లో రంజీ సీజన్‌లో ఉత్తరప్రదేశ్‌పై స్పిన్ ఆల్‌రౌండర్‌గా తొలి మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో సురేశ్ రైనా, భువనేశ్వర్ కుమార్‌లను ఔట్ చేసిన అతడు.. ఆ తర్వాత బ్యాట్‌తోనూ విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. అప్పటి నుంచి కర్నాటక జట్టులో సుస్థిర స్థానం సంపాదించిన గౌతమ్ 201617 సీజన్‌లో అద్భుతంగా రాణించాడు. 8 మ్యాచుల్లో 27 వికెట్లు తీసి ఔరా అనిపించాడు. అస్సాంపై సెంచరీతో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మొదటిసారి మూడంకెల స్కోర్ అందుకున్నాడు. లిస్ట్ ఏలో 68, ఫస్ట్‌క్లాస్‌లో 59 మ్యాచుల్లో మొత్తంగా 320 వికెట్లు కూల్చాడు. ఇండియా ఏ తరఫున న్యూజిలాండ్, వెస్టిండీస్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లయన్స్ జట్లతో ఆడిన గౌతమ్.. టీమిండియా జెర్సీతో ఒకేఒక టీ20 ఆడాడు.




ఢిల్లీక్యాపిటల్స్ కెప్టెన్‌గా జెమీమా!?

స్వదేశంలో చెలరేగి ఆడుతున్న టీమిండియా స్టార్ జెమీమా రోడ్రిగ్స్‌కు కీలక పదవి దక్కనుంది. ఇటీవలే వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో అజేయ శతకంతో అదరగొట్టిన ఇకపై కెప్టెన్‌గా మైదానంలోకి దిగనుంది. అవును.. మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ నాయకురాలిగా జెమీమా ఎంపిక దాదాపు ఖరారైంది. అయితే.. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ ఇంకా వెల్లడించలేదు. కానీ, రేపోమాపో అధికారిక ప్రకటన వెలువడనుందని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. భారత మహిళల జట్టులో కీలక ప్లేయర్‌గా ఎదిగిన జెమీమా రోడ్రిగ్స్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉంది. తాజాగా విశాఖపట్టణంలో శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపెడుతూ 69 నాటౌట్‌తో జట్టుకు భారీ విజయాన్ని కట్టబెట్టింది జెమీమా. టీ20ల్లో అనుభవంతో పాటు ఫామ్‌లోనూ ఉండడంతో జెమీమా కెప్టెన్సీ ఇవ్వాల్సిన సమయం వచ్చిందని ఢిల్లీ క్యాపిటల్స్ భావించింది. ఇండియా స్టార్‌కు సారథ్యం అప్పగిస్తున్నట్టు ఢిల్లీ సహ యజమాని పార్థ్ జిందాల్ హింట్ ఇచ్చేశాడు.'మా జట్టకు భారత క్రికెటర్ కెప్టెన్‌గా ఉండాలనే విషయంలో మేము స్పష్టంగా ఉన్నాం' అని ఢిల్లీలో మెగా వేలం మధ్యలో జిందాల్ చెప్పాడు. దాంతో.. వేలంలో కొన్న లారా వొల్వార్ట్ బదులు జెమీమాకే కెప్టెన్సీ ఇస్తారనే వార్తలు వినిపించాయి. సో.. ప్రపంచ కప్‌తో జెమీమా దశ తిరిగిందని అంటున్నారు విశ్లేషకులు.

'ఛాంపియన్' అందరికీ కనెక్ట్ అవుతుంది

హీరో రోషన్

స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రోషన్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో రామ్ చరణ్ మిమ్మల్ని చాలా ప్రశంసించారు కదా.. ఎలా అనిపించింది?

ఆనందంగా ఉంది. చరణ్ అన్న నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. నా గురించి మా సినిమా గురించి టీం గురించి ఆయన చాలా బాగా మాట్లాడారు. నిజంగా చాలా సంతోషంగా ఉంది.

మగధీరతో పోల్చారు కదా.. కాన్సెప్ట్ అంతా హెవీగా ఉంటుందా?

1948లో జరిగే కథ ఇది.. యాక్షన్ డ్రామా వార్ అన్ని చాలా గ్రాండ్ గా ఉంటాయి. చరిత్రలో బైరాన్ పల్లి గురించి చాలామందికి తెలుసు. అందులో మైఖేల్ అనే ఒక ఫిక్షనల్ క్యారెక్టర్‌ని క్రియేట్ చేసి ఈ కథని ప్రజెంట్ చేయడం జరిగింది.

ఈ సినిమాకి మూడేళ్లు సమయం కేటాయించడానికి కారణం?

నిజానికి హీరోలందరూ 25 ఏళ్లు ఏజ్ లోనే వస్తారు. నేను 21 ఏళ్లకే వచ్చేసాను. బ్రేక్ లాగా అనిపిస్తుంది కానీ కరెక్ట్ ఏజ్ ఇదే. కం బ్యాక్ ఇవ్వడానికి ఇదే కరెక్ట్ ఏజ్. ఈ గ్యాప్ తీసుకోవడం కూడా కంప్లీట్ గా నా నిర్ణయమే.

కోవై సరళ గారితో పని చేయడం ఎలా అనిపించింది?

కోవై సరళ నాన్నగారితో కూడా చాలా సినిమాలు చేశారు. చాలా అద్భుతమైన టైమింగ్ వున్న నటి. ఈ సినిమాలో నాన్న గారితో పనిచేసిన చాలామంది నటీనటులతో కలిసి నటించే అవకాశం దొరికింది.

విజువల్స్ చూస్తుంటే చాలా గ్రాండ్ గా ఉన్నాయి చాలా ఎక్కువ బడ్జెట్ పెట్టినట్టు అనిపిస్తోంది.. ఆ ఒత్తిడి మీకు ఉందా?

హాలీవుడ్ లో స్పైడర్ మాన్ లాంటి సినిమాలు దాదాపు 3000 కోట్లు పెట్టి తీస్తారు కానీ అందులో ఒక కొత్త నటుడు ఉంటాడు. ఖర్చు పెట్టేది సినిమా మీద. అంత స్ట్రాంగ్ సబ్జెక్టు ఉంది కాబట్టే అంత పెట్టారు. ఒత్తిడి ఉంటుంది. అయితే నేను దృష్టి పెట్టాల్సింది యాక్టింగ్ పైనే.

హీరోయిన్ అనస్వర గురించి?

ఇందులో హీరో హీరోయిన్ మధ్య డ్రామా అనే కాన్సెప్ట్ తో చాలా మంచి ఫన్ ఉంటుంది. అనస్వర మలయాళంలో దాదాపు 25 సినిమాలు చేసింది. చాలా ఎక్స్పీరియన్స్. తన క్యారెక్టర్ లో చాలా డెప్త్ ఉంటుంది. హీరో పర్పస్ ని ఫుల్ ఫిల్ చేస్తుంది.

కళ్యాణ్ చక్రవర్తి గారి పాత్ర ఎలా ఉంటుంది?


బైరాన్ పల్లి గ్రామంలో ఒక నిజమైన పాత్ర స్ఫూర్తితో రాసుకున్న క్యారెక్టర్ అది. ఆయనతో కలిసి నటించడం చాలా గొప్ప అనుభూతి. ఆయన డాక్టర్ కూడా. చాలా విషయాలు పంచుకునేవారు. నిజంగా ఇది బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్.

ఛాంపియన్ ఆడియన్స్ కి ఎలాంటి ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది?

ఇందులో చాలా మంచి హ్యూమన్ ఎమోషన్స్ ఉంటాయి. ఊర్లో ఉండే ఎమోషన్స్ ఛాంపియన్ లో చాలా అద్భుతంగా చూపించారు. ఆ ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది.

మీరు చేయబోయే కొత్త సినిమా గురించి?

త్వరలోనే అనౌన్స్మెంట్ ఉంటుంది. ఈసారి ఎక్కువ గ్యాప్ లేకుండా కనీసం రెండు సంవత్సరాలకి మూడు సినిమాలు చేయాలని అనుకుంటున్నాను.



'ఐ యామ్ ఎ ఛాంపియన్'

ఛాంపియన్ నుంచి ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలు భారీ చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. గిర గిర సాంగ్ అన్ని ప్లాట్‌ఫామ్‌లలో ట్రెండ్ అవుతూనే ఉండగా, మనసుని కదిలించే సెకండ్ సింగిల్ సల్లంగుడాలే కూడా అద్భుతమైన స్పందన అందుకుంది. రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ లో నటించిన ఈ చిత్రం నుంచి మూడవ పాటను ఇప్పుడు మేకర్స్ లాంచ్ చేశారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి స్వప్న సినిమా నిర్మించిన ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సమర్పించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. మూడో సింగిల్ ఐ యామ్ ఎ ఛాంపియన్ సాంగ్ ఒక ప్రత్యేకమైన, పూర్తి స్థాయి డాన్స్ నంబర్‌గా అలరించింది. గ్రాండియర్‌తో పాటు రిథ్మిక్ ఎలిగెన్స్‌ను కలిపిన ఈ పాట, భారీ సెట్‌పై, అద్భుతమైన డాన్స్‌లతో కన్నుల పండువైన విజువల్ స్పెక్టాకిల్‌గా నిలిచింది. ఎనర్జిటిక్ కంపోజిషన్, బలమైన రిథమ్‌తో శ్రోతలను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఇంటర్‌లూడ్స్ పాటకు మరింత గ్రాండ్ ఫీల్‌ను తీసుకువచ్చి, సెలబ్రేటరీ స్పిరిట్ అందించాయి. జీవితాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలనే భావనను ప్రతిబింబించే కేకే సాహిత్యం పాటకు బలం చేకూరుస్తే, పి. జయరామ్, రమ్య బెహరా తమ ఎనర్జిటిక్ వోకల్స్‌తో పాట ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. డాన్స్ ఫ్లోర్‌పై రోషన్ అదరగొట్టాడు. జాజ్ బీట్స్‌కు అనుగుణంగా అతని బాడీ లాంగ్వేజ్, ఎలిగెంట్ మూవ్‌మెంట్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. షార్ప్, గ్రేస్‌తో నిండిన అతని డాన్స్ స్టెప్స్, రిథమ్, టైమింగ్‌పై అతనికి ఉన్న అద్భుతమైన కంట్రోల్‌ను చాటిచెప్పుతాయి. ఎక్స్‌ప్రెసివ్ ఫుట్‌వర్క్ నుంచి గ్రూప్ ఫార్మేషన్స్‌కి సులువుగా మారుతూ పాటను తన భుజాలపై మోశాడు. అతని ఎక్స్‌ప్రెషన్స్ డాన్స్‌కు మరింత చార్మ్‌ను జోడించాయి. అవంతిక కూడా అదే ఎనర్జీతో కనిపించింది, వారి మధ్య కెమిస్ట్రీ తెరపై అదిరిపోయేలా వర్క్ అవుతుంది. పోనీ వర్మ కొరియోగ్రఫీ ఈ పాటకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తూ, స్టైలిష్ హుక్ స్టెప్‌తో పాటు డైనమిక్ డాన్స్ మూవ్స్‌తో విజువల్స్‌ను మరో లెవల్‌కి తీసుకెళ్లింది.



'శంబాల' ట్రైలర్ విడుదల

షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మాతలుగా వెర్సటైల్ యాక్టర్ ఆది సాయి కుమార్ హీరోగా రానున్న చిత్రం 'శంబాల'. యగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో అర్చన అయ్యర్, స్వసిక, రవి వర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. ఈ సినిమాను డిసెంబర్ 25న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ ఆడియెన్స్‌ను మెప్పించాయి. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో అంచనాల్ని మరింతగా పెంచేందుకు శంబాల మిస్టిక్ ట్రైలర్‌ను నేచురల్ స్టార్ నాని చేత ఆదివారం నాడు విడుదల చేయించారు. ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం నాని మాట్లాడుతూ..''శంబాల' ట్రైలర్‌ని చూశాను. అద్భుతంగా ఉంది. ఇలాంటి జానర్ చిత్రాల్నే ఆడియెన్స్ ఇప్పుడు కోరుకుంటున్నారు. ఇలాంటి సినిమాల్ని కరెక్ట్‌గా చేస్తే.. టెక్నికల్‌గా, మేకింగ్ పరంగా సెట్ అయితే ఎలాంటి ఇంపాక్ట్‌ను క్రియేట్ చేస్తుందో ఇది వరకే చూశాం. ఈ ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. బ్యాక్ గ్రౌండ్‌లో వచ్చే ఇంగ్లీష్ సాంగ్ కూడా అదిరిపోయింది. ఆ పాట చాలా స్టైలిష్‌గా ఉంది. ఆది నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. మంచి నటుడు, మంచి డ్యాన్సర్. మంచి నటుడికి మంచి సినిమా పడితే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'శంబాల'తో ఆదికి మంచి విజయం దక్కాలి. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలి. 'శంబాల' టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.



బ్యాడ్ గాళ్స్ ట్రైలర్ విడుదల

ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై రేణు దేశాయ్, అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, మొయిన్, రోహన్ సూర్య ముఖ్య తారాగణం తో '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' చిత్ర దర్శకుడు ఫణి ప్రదీప్ ధూళిపూడి దర్శకత్వంలో వస్తున్న మరో ఎంటర్టైనర్ చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మాతలు. ఈ చిత్రం క్రిస్మస్ పండుగ కానుకగా డిసెంబర్ 25న విడుదల కానుంది. దర్శకుడు మారుతి ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "ట్రైలర్ చాలా బాగుంది, ప్రామిసింగ్ గా అనిపించింది. దర్శకుడు ఫణి ప్రదీప్ ధూళిపూడి (మున్నా) నాకు చిరకాల మిత్రుడు, ఇండస్ట్రీ లో సాధు జీవి, మంచి సంగీత జ్ఞానం ఉన్నవాడు. తన మొదటి చిత్రం లోని నీలి నీలి ఆకాశం పాట ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలుసు. ఇప్పుడు 'బ్యాడ్ గాళ్స్' చిత్రం తో మన ముందుకు వస్తున్నాడు. ఒక మంచి విషయాన్ని కొత్త గా చెప్పడానికి ప్రయత్నం చేసాడు . ఒక ఐదుగురు కొత్త అమ్మాయిలతో సినిమా చేయడం, ప్రొడక్షన్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా సినిమా ని పూర్తి చేయడం తన ప్యాషన్ కి నిదర్శనం. సినిమా టైటిల్ మాత్రానే 'బ్యాడ్ గాళ్స్' కానీ సినిమా అంతా పాజిటివ్ గా ఉంటుంది. డిసెంబర్ 25న విడుదల అవుతుంది, అందరు కష్టపడి పనిచేసారు. ఇలాంటి కాన్సెప్ట్ సినిమాలు, ఆడవారికి ఇంపార్టెంట్ ఇచ్చే సినిమా తప్పక ఆడాలి. ఈనాటి ఆడపిల్లలు ఎలా ఉన్నారు, వాళ్ళ ఆలోచన విధానం, వాళ్ళు ఏమి కోరుకుంటున్నారు అనే కాన్సెప్ట్ తో తీసిన చిత్రం ఇది. తప్పక చూడండి, ఈ 'బ్యాడ్ గాళ్స్' చిత్రాన్ని ఆదరించండి" అని తెలిపారు.

Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at h.no. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200